# ఉపాధ్యాయులను యంత్రాలుగా చూడడం మానాలి

## ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి

ప్రొద్దుటూరు అర్బన్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :

విద్యా బోధన చేసే ఉపాధ్యాయులను పని యంత్రాలుగా భావించడం మానుకోవాలని ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వేసవి సెలవుల్లో కూడా ఉపాధ్యాయులకు వివిధ రకాల పనులను అప్పగించి వాటిని పరవేక్షించాలని చెప్పడం ప్రభుత్వ నిరంకుశ ధోరణికి అద్దం పడుతోందన్నారు. 11 నెలల పాటు ఏకధాటిగా తరగతి గదిలో విద్యార్థులకు పాఠాలు చెప్పడంతో పాటు పలు రకాల బోధనేతర పనుల భారం మోసిన ఉపాధ్యాయులకు సెలవుల్లో కూడా విరామం ఇవ్వకుంటే ఎలా అని ప్రశ్నించారు. విద్యా సంవత్సరం ఆరంభం నుండి రకరకాల వత్తిళ్లు తెస్తూ వారితో వెట్టి చాకిరి చేయించుకున్నారే కానీ వారికి దక్కాల్సిన సౌకర్యాలను మాత్రము కల్పించకపోవడం బాధాకరమన్నారు. ఈ వేసవి సెలవులు ముగిసేలోగా పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించడం, బదిలీలు ,పి అర్ సి, డీఏ బకాయిలు చెల్లించడం వంటి సమస్యలు కూడా పరిష్కరించి వారు నూతన విద్యా సంవత్సరంలో నూతనోత్సాహంతో విద్యాబోధన చేసేలా చూడాలన్నారు. ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలు పలు జిల్లాల్లో ఘోరంగా ఉన్నాయని. ముఖ్యమంత్రి సొంత జిల్లాలో పాటు విద్యాశాఖ మంత్రి జిల్లాలో కూడా ఉత్తీర్ణత శాతం చాలా తక్కువగా ఉందన్నారు. విద్యారంగం కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నామని డప్పు కొట్టుకొనే ప్రభుత్వం ఈ ఫలితాలకు ఏ సమాధానమిస్తుందన్నారు. ఈ ఫలితాలు ముమ్మాటికి ప్రభుత్వ వైఫల్యమేనని ప్రభుత్వం తీసుకున్న పలు విధానాల వల్ల ఈ దారుణ పరిస్థితి నెలకొందన్నారు. ఇప్పటికైనా తమ లోపాలను సరిదిద్దుకొని వచ్చే ఏడాదైనా ఉత్తీర్ణత శాతం పెరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు.

# ఈసీఈ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విద్యార్థుల వీడ్కోలు సభ

కడప ఏప్రిల్ 28, ప్రభాతవార్త



కందుల ఓబుల్ రెడ్డి ఇంజనీరింగ్ కాలేజీ (కే ఓ ఆర్ ఎమ్ )లో తమ మధుర అనుభవాలను మరియు తమ చదువు ను గుర్తు చేసుకుంటూ చివరి సంవత్సరం విద్యార్థులు ఆట పాటలతో ఫేర్ వెల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కాలేజీ వదిలి వెలుతున్నందుకు ఒకింత ఉద్వేగభరితంగా మొదలైన కార్యక్రమం తర్వాత అంత్యాక్షరి, ఫన్ గేమ్, ట్రేసర్ హంట్ లాంటి కార్యక్రమాలతో ఘనంగా గా ముగిసింది. చివరి సంవత్సరం విద్యార్థులు మాట్లాడుతూ తమకు కాలేజ్ నుండి ఎన్నో మంచి అనుభవాలు పొందానని గురువుల శిక్షణలో మంచి విద్యను అభ్యసించామని తెలిపారు. మూడవ సంవత్సర విద్యార్థులను మంచిగా చదివి మంచి ఉద్యోగాలు పొందాలని కోరారు. కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్, ప్రొఫెసర్ లు ప్రసంగించారు. కళాశాల చైర్మన్ వెంకట శివా రెడ్డి, సెక్రెటరీ లిఖిత రెడ్డి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ మంచి ఉద్యోగం తో జీవితం లో స్థిరపడాలని కోరారు



# జగన్ సృజనాత్మక ఆలోచనే పోలీస్ కంప్లైంట్ అథారిటీ బోర్డు

ప్రొద్దుటూరు ఏప్రిల్ 28, ప్రభాతవార్త



రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి ముఖ్య మంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజా సంక్షేమం కోసం చేస్తున్న సృజనా త్మక ఆలోచనల్లో పోలీస్ కంప్లైంట్ అథారిటీ ఒకటని, అందులో భాగంగా రాయలసీమ పోలీస్ కంప్లైంట్ అథారిటీ సభ్యులుగా అడ్వకేట్ కాకర్ల నాగ శేషా రెడ్డిని నియమించడం సంతోషకరమని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ నూతన ఆలోచనలలో భాగమే పోలీస్ కంప్లైంట్ అథారిటీ బోర్డు ఏర్పాటు అన్నారు ఈ బోర్డులో రాష్ట్రస్థాయితో పాటు జిల్లా స్థాయి ఓటు చైర్మన్, సభ్యులను నియ మించారన్నారు అందులో భాగంగా రాయలసీమ పోలీస్ కం ప్లైంట్ అత్తారింటికి బోర్డు సభ్యులుగా అడ్వకేట్ వైసిపి సీనియర్ నాయకులు కాకర్ల నాగశేషారెడ్డిని నియమించడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు ప్రొద్దుటూరు నియోజకవర్గ ప్రజలకు వీలైనంత న్యాయం చేయడానికి కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు కాకర్ల నాగశేషారెడ్డి మాట్లాడుతూ గత 40 ఏళ్లుగా రాజకీయాలలో ఉన్నా మిత్రుడు అభిమాన నేత రాచమల్లు శివప్రసాద్ రెడ్డి నేతృత్వంలో ఈ పదవి దక్కడం హర్షనీయమన్నారు. రాయలసీమ పోలీస్ కంప్లైంట్ అథారిటీ బోర్డు సభ్యులుగా నియమించిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి సహకరించిన ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయక బాధితులకు న్యాయం జరిగేలా కృషి చేస్తానని తెలిపారు సమావేశంలో మున్సిపల్ చైర్పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు పాల్గొన్నారు.

# ప్రధానోపాధ్యాయుల నిర్లక్ష్యం వల్లే విద్యార్థులు మాస్ కాపీయింగ్

## స్టేట్ అసెస్మెంట్ సెల్ సభ్యుడు ఎన్.వి.గంగరాజు

కడప వైద్యవిభాగం, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:



విద్యార్థులు సామూహిక కాపీలు రాస్తున్నారని ప్రధానోపాధ్యాయులు నిర్లక్ష్యం వహించారని ఎస్‌సీఈఆర్టీ స్టేట్ అసెస్మెంట్ సెల్ సభ్యుడు ఎన్.వి. గంగరాజు ఆరోపించారు. వైఎస్ఆర్ జిల్లా వి.ఎన్.పల్లి మండలం ఎన్.పాలగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సీబీఏ3/ఎస్ఏ2 పరీక్ష నిర్వహణ లో విద్యార్థులు సామూహిక కాపీలు రాయడం ప్రధానోపాధ్యాయులు నిర్లక్ష్యం వహించారని ఈ మేరకు ఆయన జిల్లా విద్యాశాఖ అధికారికి పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ 28వ తేదీ శుక్రవారం 8.45 నిమిషాలకు ఎన్ పాలగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు పరిశీలన నిమిత్తం వెళ్లానన్నారు. అన్ని తరగతుల గదుల్లో విద్యార్థులు మాస్ కాపీయింగ్ చేస్తున్నారని ఈ విషయం ప్రధానోపాధ్యాయులకు కూడా తెలిపి విద్యార్థులు కాపీలు రాయడం చూపించడం జరిగిందని తెలిపారు. ఆ పాఠశాల ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను కోరారు.

# ఘనంగా ఫేర్‌వెల్ పార్టీ..



పెండ్లిమర్రి, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:

మండలంలోని పగడాలపల్లె ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ఘనంగా ఫేర్‌వెల్ పార్టీ నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింహ ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో మెలగాలన్నారు. అలాగే క్రమశిక్షణతో మెలిగితే మంచి భవిష్యత్తు ఉందన్నారు. చక్కగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన తెలిపారు. 5వ తరగతి విద్యార్థులు ఘనంగా ఫేర్‌వెల్ పార్టీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అబ్దుల్ ఖాదర్, రఘురామిరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

# 30న ఆర్యవైశ్య నిరుపేదలకు నివాస స్థలాల పట్టాలు పంపిణీ

ప్రొద్దుటూరుఅర్బన్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త

ఆర్యవైశ్య నిరుపేదలకు నివాసస్థలముల పట్టాలు పంపిణీ కార్యక్రమం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరిదేవి జన్మదినం శుభసందర్భముగా ఈనెల 30వ తేదీ ఉదయం 9 గంటలకు శ్రీ వాసవి గాధంశెట్టి చెంచయ్య పద్మావతమ్మ కళ్యాణమండపము నందు ఏర్పాటు చేస్తున్నట్లు ఆర్యవైశ్య సభ అధ్యక్షుడు బుసెట్టి రామ్మోహన్ రావు, కార్యదర్శి మురికి నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమమునకు ఆర్యవైశ్యులు ఎల్లరు పాల్గొనాలని, మరియు అమ్మవారి జయంతి సందర్భముగా ఆదివారము శ్రీవాసవిమాతకు ఉదయం 5.30 ని?లకు శ్రీ వాసవి సుప్రభాత సేవ విశేషపూజ కార్యక్రమములు చండీ హోమము, పూర్ణాహుతి కార్యక్రమములు ఉన్నట్లు వారు తెలిపారు. జరుగునని పూజ అనంతరం భక్తాదులు, తీర్థప్రసాదములు స్వీకరించి శ్రీ వాసవిమాత అనుగ్రహము పొందవలసినదిగా కోరుచున్నాము.

# 30న సగర కులస్తుల ఆత్మీయ సమ్మేళనం

ప్రొద్దుటూరు అర్బన్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త




ఈ నెల 30వ తేదీ ఆదివారం స్థానిక రాజీవ్ సర్కిల్ దగ్గర వున్న ఎన్జీవో హోం నందు సగర కులస్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నామని సంఘం జిల్లా అధ్యక్షుడు మాదాసు మురళీ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ 30న ఎన్జీవో హోం నందు జరిగే ఈ సమావేశానికి విశిష్ట అతిథులుగా ఆర్టీపిపి ఏఈఈ పట్నం కవిత, సెంట్రల్ స్టీల్ బోర్డు మెంబరు చిన్నపల్లి నాగరాజు, వ్యాపారవేత్తలు జోడు విశ్వప్రసాద్, పంజగల మురళీ, బెడదూరు రాము, సభాధ్యక్షులుగా మాదాసు మురళీ, బండి కేశవనాథ్ విచ్చేస్తున్నారని వివరించారు. కార్యక్రమం అనంతరం సగర కుల ఉచిత వివాహ పరిచయ వేదిక నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో సగర కులస్థులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

# మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కార్యక్రమాలను విజయవంతం చేయండి

పీలేరు, ఏప్రిల్ 28 ప్రభాతవార్త




రాష్ట్ర భూగర్భగనుల శాఖ, విద్యుత్, అటవీశాఖా మంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రా రెడ్డి శనివారం నియోజకవర్గ పరిధిలోని కేవి.పల్లె, పీలేరు మండలాలలో పలు రకాల అభి వద్ది కార్యక్రమాలతో పాటు పంచాయతీ భవనాలను ప్రారం భిస్తారని మంత్రి కార్యక్రమాన్ని వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని ఏపీఎండీ డైరెక్టర్ హరీష్‌రెడ్డి కోరారు. శుక్రవారం కేవి.పల్లె, పీలేరు మండలాల పరిధిలోని వైసీపీ ముఖ్య నాయకులు, కార్యకర్త లతో సమావేశాలు నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రజలకు కావలసిన కనీస అవసరాలను గుర్తించిన రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎంపీ మిథున్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే చింతల నియోజకవర్గం పీలేరులో విస్తతంగా పర్యటించి శనివారం జరిగే కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆదేశించినట్లు హరీష్‌రెడ్డి తెలిపారు. అదే తరుణంలో ప్రజల అవసరాలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కూడా అధికారులతో సమావేశమై నిర్ణయాలు తీసుకుంటారని ఆయన తెలిపారు. ప్రతి గ్రామం నుంచి అధిక సంఖ్యలో కార్యకర్తలు, మండల పార్టీ కన్వీనర్లు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, జేసీఎస్ మండలాల ఇన్‌చార్జిలు, ఎంపీటీసీలు, సర్పంచిలు సచివాలయ కన్వీనర్లు, గృహసారధులు వైఎస్సార్ కుటుంబ సభ్యులు తప్పకహాజరు కావాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జీవి.శ్రీనాధరెడ్డి, ఏటీ.రత్నశేఖర్‌రెడ్డి, సర్పంచి హబీబ్‌బాషా, మాజీ సర్పంచి హుమయూన్,ఎంపీ పీఆర్‌ట ఉదయ్, డీసీసీబీ డైరెక్టర్, షామియానా షఫీ, కన్వీనర్ దండు జగన్‌మోహన్‌రెడ్డి, చక్ర ధర్, రమేష్‌రెడ్డి, మహిత ఆనంద్, మార్కెట్ కమిటీ మెంబర్లు వైకాపా నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ ంది పాల్గొన్నారు.

# 10 లీటర్ల నాటుసారా స్వాధీనం- 400లీటర్ల ఊట ధ్వంసం

కేవి.పల్లె, ఏప్రిల్ 28 ప్రభాతవార్తః



ఎస్‌ఈబీ అడిషినల్ ఎస్పీ డాక్టర్ రాజ్‌కమల్ ఆదేశాల మేరకు మండలంలోని జిల్లేళ్లమంద తాండా చుట్టుపక్కల గల అటవీ ప్రాంతంలో దాడులు నిర్వహించగా 10లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకుని రెడ్డి నాయక్‌ను అరెస్టు చేసినట్లు తెలిపారు. చుట్టుపక్కల దాడులు నిర్వహించగా 400 లీటర్ల నాటు సారా ఊట ధ్వంసం చేశామన్నారు. ఈదాడిలో రాయచోటి ఎస్‌ఈబీ అసిస్టెంట్ ఎన్స్‌ఫోర్సుమెంటు సూపరింటెండెంట్ రవి, పీలేరు ఎస్‌ఈబీ సీఐ గురుప్రసాద్, ఎస్సై లక్ష్మీనరసయ్య సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రపంచ పని భద్రత, ఆరోగ్యంపై అవగాహన

కడప ఏప్రిల్ 28, ప్రభాతవార్త




నగర శివారులోని కె ఎస్ ఆర్ ఎం ఇంజనీరింగ్ కళాశాలలో కళాశాల హెల్త్ క్లబ్, సెక్సువల్ హరాస్మెంట్, ఉమెన్ ఎంపవర్మెంట్ విభాగం వారి సంయుక్త ఆధ్వర్యంలో నేడు ప్రపంచ పని భద్రత- ఆరోగ్య దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన శ్రీమతి డాక్టర్ హరిత న్యూరో మానసిక వైద్య నిపుణులు మైండ్ కేర్ హాస్పిటల్ (కడప) వారు మాట్లాడుతూ ఉద్యోగస్తులందరూ పనిచేసే చోట ఒత్తిడికి లోను కాకుండా తగు భద్రత నియమాలు పాటిస్తూ వారు భద్రంగా ఉండి, తోటి వారు కూడా అప్రమత్తంగా భద్రతా మెళకువలు కలిగి ఉండాలని, పనిలో కలిగే ఒత్తిడి నుండి బయటపడే మార్గాల గురించి వివరంగా నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని), ప్రధాన ఆచార్యులు డాక్టర్ వి ఎస్ ఎస్ మూర్తి, అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ శ్రీ పి ప్రేమ్ కుమార్, హ్యుమానిటీస్ అండ్ సైన్సెస్ విభాగాధిపతులు శ్రీమతి డాక్టర్ శ్రీవాణి, ప్రోగ్రాం సమన్వయకర్తలు, శ్రీ ఏ. ఆనంద్, జి రాధా, షర్మిల భాను, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందిరమ్మ కాలనీలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు

దువ్వూరు, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:




మండల కేంద్రమైన దువ్వూరు రెవెన్యూ గ్రామంలోని ఇందిరమ్మ కాలనీలో మండల రెవెన్యూ అధికారులు శుక్రవారం హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. దువ్వూరులోని 645/1. 646/1బి. 646/2లో గతంలో కొంత మందికి డీపట్టాలు అందజేయడం జరిగిందన్నారు. అయితే ఇటీవల ఈడీ పట్టాలు అమ్మకాలు, కొనుగోలు జరుగుతున్నట్లు సమాచారం రావడం, పలుసమస్యలు అధికారుల దృష్టికి రావడంతో తహసీల్దారు రమాకుమారి ఇందిరమ్మ కాలనీలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించింది. దీంతో వీఆర్వో ఓబయ్య 2, 3 సర్వే నెంబర్లలో ఎవరూ కూడా డీపట్టాలు అమ్మరాదని, కొనరాదని హెచ్చరిస్తూ బోర్డు ఏర్పాటు చేశారు. అట్లు అతిక్రమిస్తే చట్టరీత్య చర్యలు తీసుకుంటామన్నారు. ఇందిరమ్మ కాలనీలో డీ పట్టాలు పొందిన వారు మాత్రమే ఉండాలని తెలిపారు.

# అసత్య ప్రచారం తగదు..

## - ఆలయ పున: నిర్మాణం కోసం సహకరించండి

కడప కార్పొరేషన్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:



కడప నగరంలోని మాసా పేట లో ఉన్న పురాతనమైన శ్రీసీతా రాముల, శివాలయం ఆలయాల తొలగింపుపై కొంత మంది అసత్య ప్రచారం చేయడం తగదని ఆలయ కమిటీ ధర్మకర్త గున్న గంగాధర్, ఆలయ కమిటీ గౌరవ సలహా దారులు చిగురుపాటి త్యాగరాజు అన్నారు. శుక్రవారం స్థానిక మాసాపేటలోని డివిజన్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బక్కా అయ్యన్న ఆశయాలకు అనుగుణంగా ఆలయం పునర్ నిర్మించడం, స్థానికులకు పట్టాలు ఇప్పించడం వంటివి కమిటీ సభ్యులుగా తాము చేస్తామని పేర్కొన్నారు. నగరపాలక సంస్థ కమిషనర్ సూర్యసాయి ప్రవీణ్‌చంద్ స్థానికులకు, ఆలయ అభివృద్ధికి అన్నివిధాలా సహకరిస్తున్నారన్నారు. ఆలయ స్థల ఆక్రమణదారులు విద్వేషాలను రెచ్చగొడుతున్నారని ఆరోపించారు. ఆక్రమిత స్థలాలను అనుభవిం చేందుకు ఆలయ పునర్నిర్మాణాన్ని అడ్డుకుంటున్నారని ఆరోపించారు. రోడ్డు వెడల్పులో స్థలాలు పోయిన వారికి, ఆలయ పునర్నిర్మాణానికి కమిషనర్ సహక రిస్తున్నారని పేర్కొన్నారు. 54 సెంట్లు ఆలయ స్థలాన్ని స్వాధీనం చేసుకొని అభి వృద్ధి చేసేందుకు రూ.30లక్షలు మంజూరు చేసిన కమిషనర్‌ను అభినందించారు. ఆలయ పున: నిర్మాణం కోసం స్వచ్ఛందంగా ఆక్రమించిన స్థలం ఇస్తామని స్థాని కులు 2010లో సంతకాలు, వేలిముద్రలు వేసిన పత్రాలు కమిటీ వద్ద ఉన్నా యని తెలిపారు. 2020లో మేయర్ సురేష్ బాబుతో ఈ విషయంపై చర్చిం చామన్నారు. ఎండోమెంట్, సీడీఎం కార్యాలయానికి లేఖలు వచ్చేలా కృషి చేశారని చెప్పారు. ఇళ్ల పట్టాలు ఇస్తామని డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా, మేయ ర్ సురేష్‌బాబులు మున్సిపల్ సమావేశంలో చెప్పారని గుర్తు చేశారు. ఆలయ స్థలాన్ని ఆక్రమించిన వారి నుంచి స్వాధీనం చేసుకొని పునర్ నిర్మాణం చేపడతా మని పేర్కొన్నారు. ఆక్రమణలను తొలగిస్తుంటే ఆలయాన్ని తొలగి స్తున్నారంటూ దుష్ప్రచారాలు చేస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో కమిటీ ఉపాధ్యక్షులు పెంచల నరసింహులు, జి.వరాహులు, కంచుపాటి బాబు, ఎం.ఫిలిప్, పాల్గొన్నారు.

# వర్షంతో నేలకొరిగిన పంటలు

దువ్వూరు, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:

మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో శుక్రవారం సాయంత్రం వర్షం కురవడంతో ఆరుతడి పంటలు, వరి పంటలు నేలకొరిగాయి. మండలంలోని ఎర్రబల్లె, ఉక్కాయపల్లె, అన్నపుసాత్రపుపల్లె తదితర గ్రామాల్లో రబీ సీజన్‌లో ఎక్కువ విస్తీర్ణంలో వరి సాగు చేశారు. ఈ గ్రామాల పరిధిలో వర్షంతో పాటు గాలి వీయడంతో చేతికొచ్చిన వరి పంట నేలకొరిగిందని రైతులు వాపోయారు. అలాగే మండలంలోని పలు గ్రామాల్లో నూగు, కొర్ర, సొద్ద పంటలు కూడా వర్షంతో దెబ్బతిన్నాయన్నారు. కొంత మంది నూగు పంటను కోసి నూర్పిడి చేసుకుంటుండగా వర్షం రావడంతో నూగులు తడిసిపోయాయి. శుక్రవారం వచ్చిన వర్షం రైతులకు నష్టాన్ని తెచ్చింది.

# నిచ్చెన లేక శుభ్రతకు నోచని మంచినీటి పథకం

గోపవరం, ఏప్రిల్ 29 ప్రభాతవార్త;



మండలంలోని రచాయిపేట లో ఉన్న రక్షిత మంచినీటి పథకానికానికి ఎంతో కాలంనుంచి నిచ్చన లేదు.ఈ కారణంగా ఆ రక్షిత మంచి నీటి ట్యాంకును శుబ్రం చేయలేక పోతున్నారు. ఈ మేరకు ఆ ట్యాంకు నుంచి మురికి నీరు వస్తూ న్నాయి, శుబ్రతకు నోచుకోని ట్యాంకు నుంచి వచ్చే నీటి వల్ల తమకు ఎటువంటి వ్యాదులు వస్తాయోనని ప్రజలు ఆధోళన చెందుతున్నారు.ఈ విషయాన్ని పలుమార్లు సంబందిత అదికారులకు తెలిపామన్నారు. అయినా ఇంతవరకూ ఎటు వంటి చర్యలూ చేపట్టలేదని స్తానికులు ఆవేదన వ్యక్తం చేస్తోన్నారు.కాగా ఆ ట్యాంకుకు తొలుత ఇనుప నిచ్చన ఉండేది.తృప్పు పట్టడం వల్ల ఆ నిచ్చన పూర్తిగా చెడిపోయింది.ఇప్పటికైనా సంబందిత అదికారులు వెంటనే తగిన చర్యలు చేపట్టి నూతన నిచ్చనను ఏర్పాటు చేసి,మంచి నీటి ట్యాంకును శుబ్రం చేసి ఆదుకోవాలని స్దానికి ప్రజలు కోరుతున్నారు.

# గ్రామ సమీపానున్న కొండకు నిప్పు

గోపవరం,ఏప్రిల్ 29 ప్రభాతవార్త;



మండలంలోని మడకలవారిపల్లెకు అత్యంత సమీపానున్న కొండకు శుక్రవారం ప్రమాద వశాత్తు నిప్పు అంటుకుంది, విపరీతమైన మంటలు ఏర్పడడంతో ఆగ్రామ ప్రజలు భయాందోళనకు గురైయ్యారు. కొండ కిందనే పసు గ్రాసానికి చెందిన వరిగడ్డి వాములు మరికొన్ని కొట్టాలు ఉన్నాయి.ఎక్కడ మంటలు వచ్చి వరిగడ్డి వాములకు అంటుకొని అగ్ని ప్రమాదం అదికమవుతుందో నని స్దానికులు ఆంధోళన చెందారు.అయితే ఆగ్రామ ప్రజలు సంయుక్తంగా కలిసి మంటలను ఆర్పగలిగారు. జరగనున్న ప్రమాదం తప్పిపోయింది.

# కుష్ఠువ్యాధి గ్రస్థులకు ఎంసీఆర్ పాదరక్షల పంపిణీ

పులివెందుల, ఏప్రిల్ 28, ప్రభాతవార్త :



పులివెందులలో గురివారం 9 మంది కుష్ఠువ్యాధి గ్రస్తులకు సూక్ష్మకణ రబ్బరు పాద రక్షలను శుక్రవారం డాక్టర్ నవీన్, డాక్టర్ జీవన్ కుమార్, డాక్టర్ పర్వీన్‌తాజ్ చేతుల మీదుగా రోగులకు పంపిణీ చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు వ్యాధి గ్రస్తుల కాళ్లకు సరిపోవు కొలతలు తీసుకుని పులివెందులలోని పాదరక్షలు తయారు చేసి పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు ఈవన్, ప్రసాద్, డీపీఎంవో సుబ్బారెడ్డి, ఆశ కార్యకర్తలు, సిబ్బంది, పాల్గొన్నారు.

# ప్రవాసాంధ్ర బీమా అభయ హస్తం లాంటిది

కడప కార్పొరేషన్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:




రవి శంకర్ జీవనోపాధి కోసం 2015లో కువైట్‌కు వెళ్లాడు. 2021 జులై కువైట్‌లోని ఒక కంపెనీలో హెల్పర్‌గా పని చేస్తున్న సమయంలో ఇనుప సామాన్లు రవి శంకర్ ఎడమ కాలిపై పడి 5 వేళ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. 2020 ఏపీఎన్ఆర్‌టీఎస్ సభ్యుల ద్వారా కువైట్‌లో రూ.550 చెల్లించి ప్రవాసాంధ్ర బీమా చేశారని ఏపీఎన్ఆర్టీఎస్ డైరెక్టర్ ఇలియాస్ పేర్కొన్నారు. ఏపీఎన్ఆర్టీఎస్ ఇన్సూరెన్స్ ఇన్‌ఛార్జి ఎ.నరేష్ ఇన్సూరెన్స్ కంపెనీ వారితో మాట్లాడి రూ.2లక్షలు రవిశంకర్‌కు అందేలా చేశారన్నారు. గురువారం ప్రవాసాంధ్ర సేవ కేంద్రంలో వేల్పుల రవిశంకర్‌కు ప్రవాసాంధ్ర బీమా రూ.2లక్షల చెక్కును మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసులురెడ్డి అందించారు. ప్రమాదం బారిన పడిన వారికి ప్రవాసాంధ్ర బీమా అభయహస్తం వంటిదన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, ఛైర్మన్ మేడపాటి వెంకట్, సీఈవో పి.హేమలత రాణి, డైరెక్టర్ ఇలియాస్, కువైట్ వైఎస్ఆర్‌సీపీ కన్వీనర్ ముమ్మడి బాలిరెడ్డి, కువైట్ రీజనల్ కోఆర్డినేటర్ నాయని మహేశ్వర్‌రెడ్డి, ఇన్సూరెన్స్ ఇన్‌ఛార్జి ఎ.నరేష్‌కు మార్‌లకు వేలుపుల రవిశంకర్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌ఛైర్మన్ మర్రి రవి, ఏపీఎన్ఆర్‌టీఎస్ కువైట్ రీజనల్ కోఆర్డినేటర్ ఎస్.జాఫర్ అలీ, మున్సిపల్ కౌన్సిలర్లు డొంకా సూరి, షేక్ న్యామతుల్లా, నూర్‌బాషా, ఖాజా, తోట లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

# లక్ష్మీదేవమ్మను పరామర్శించిన తెలుగుదేశం నాయకులు

బద్వేలు, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :



పట్టణంలోని విద్యా నగర్‌లో గురువారం కొందరు అధికార పార్టీ నేతలు లక్ష్మీ దేవమ్మ ఇంటిని ధ్వంసం చేసిన సంఘటన విధితమే. ఈ విషయంపై అధికారులు స్పందించి వెనువెంటనే బాధిత మహిళ లక్ష్మీదేవమ్మకు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. దీంతో టీడీపి జిల్లా అధ్యక్షులు లింగారెడ్డి ఆధ్వర్యంలో నాయకులు బాధితురాలైన లక్ష్మీదేవమ్మ ఇంటికి వెళ్ళి పరామర్శించారు. బాధితురాలికి జరిగిన అన్యాయంపై టీడీపీ నాయకులు క్షుణ్ణంగా పరిశీలించడం జరిగింది. అధికార పార్టీ నాయకుల దౌర్జన్యం, ఆగడాలు రోజు రోజుకూ పెరిగి పోతున్నాయని, ఒక నిరుపేద కుటుంబానికి చెందిన భర్త లేని ఒంటరి మహిళ ఇంటిపై దాడి చేయడమేగాక ఇంటిని ధ్వంసం చేసి ఇంటిలోని సామాగ్రిని చెల్లాచెదురుగా పడవేయడం హేయమైన చర్య అన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గుర్రంపాటి వెంగల్ రెడ్డి, కొంకుల రాంబాబు, జహంగీర్ బాష, రమణయ్య తదితర టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# విషజ్వరాల నేపథ్యంలో వైద్యశిబిరం ఏర్పాటు

నందలూరు, ఏప్రిల్ 28 ప్రభాతవార్త



నందలూరు మండలంలోని మదనమోహనపురం గ్రామంలో విషజ్వరాలు విజృంభిస్తున్న నేపథ్యంలో అప్రమత్తమైన మండల వైద్యశాఖ మదనమోహన పురం పంచాయతి సిబ్బంది సహకారంతో పారిశుద్ధ్య కార్యక్రమాలు, వైద్యశిబిరం నిర్వహించడం జరి గిందని మండల వైద్యాధికారులు డాక్టర్ సృజన, డాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరి సరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి, నీరు నిల్వ ఉండేచోట బ్లీచింగ్, వేస్ట్ ఆయిల్ వంటివి చల్లాలని గ్రామ పంచాయతి సిబ్బందికి, ప్రజలకు సూచనలు ఇవ్వడం జరిగింది. దోమలు రాకుండా దోమ తెరలు, మస్కిటోకాయల్స్ వంటివి తప్పనిసరిగా ఉపయోగించాలని అన్నారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

# మేడా విజయశేఖర్‌రెడ్డి చేతుల మీదుగా సీతారాముల కళ్యాణం

నందలూరు, ఏప్రిల్ 28 ప్రభాతవార్త



నందలూరు మండలం ఎర్రచెరువు పల్లె గ్రామ పంచాయతి హరి జన వాడలో శుక్రవారం అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజంపేట యువ నాయకులు మేడా విజయశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రజలు, నియోజకవర్గ ప్రజలు అందరూ సుఖసంతోషాలతో ఆయు రారోగ్యాలతో ఉండాలని, రైతులు పచ్చని పంటలతో ప్రతిఒక్కరు ఆనందంగా ఉండాలని స్వామివారికి ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో చింతకుంట యానాదిరెడ్డి, ఎర్ర చెరువుపల్లె వేణుగోపాల్, తిప్పన పెంచలయ్య, ఏములూరు రామచంద్ర, ఇరువూరి సుధాకర్, ఇరువూరి రమేష్, ఇరూ వూరి నాగయ్య, ప్రజలు, నాయ కులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

బ్రహ్మంగారి మఠం, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :

మండలంలోని మైదుకూరు-బద్వేలు ప్రధాన రహదారిలో జరిగిన రోడ్డు ప్రమా దంలో ఒక వ్యక్తి దుర్మరణం చెందిన సంఘటన చోటు చేసుకుంది. వివరాల లోకి వెళితే... బద్వేలు నుండి అంకయ్య (50) అనే వ్యక్తి ఎద్దును పట్టుకొని వెళుతుండగా రాణిబావి దగ్గర డి.అగ్రహా రం సమీపంలో వెనుక వైపు నుండి అతి వేగంగా వచ్చిన లారీ ఢీకొనడంతో ఈ ప్రమాదంలో అంకయ్య అక్కడికక్కడే మృతిచెందడం జరిగినది. మృతుడు బద్వేలు పట్టణంలోని సిద్ధార్థ పాఠశాల సమీ పంలో నివసిస్తున్నట్లు గుర్తించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# అంగన్వాడీ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల

బద్వేలు, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :

అంగన్వాడీ పోస్టుల భర్తీకి అధికారులు నోటిఫికేషన్ విడుదల చేశారు. బద్వేలు, బి.కోడూరు, అట్లూరు, గోపవరం మండలాలల్లో ఖాళీగా ఉన్న అంగన్వాడీ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేశారు. బద్వేలు మండలం నందు వీరబల్లి అంగన్వాడీ కేంద్రం సహాయకురాలుకు ఓసి కేటగిరి, బి.కోడూరు మండలం సిద్దుగారిపల్లె అంగన్వాడీ సహాయకురాలుకు ఓసి కేటగిరి, గోపవరం మండలం లక్కావారిపల్లె అంగన్వాడీ సహాయకురాలుకు బిసి-సి కేటగిరిలో, అట్లూరు మండలంలోని అట్లూరు-1 అంగన్వాడీ సహాయకురాలు పోస్టుకు ఎస్టీ కేటగిరికి చెందిన అభ్యర్థులకు అధికారులు కేటాయించడం జరిగింది. దరఖాస్తు చేసుకునే వివాహిత మహిళకు జులై 01, 2023 నాటికి 21 సంవత్సరాలు వయసు పూర్తయి 35 సంవత్సరాల లోపు వయసు కలిగి ఉండాలని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకునేందుకు ఐసిడిఎస్ ప్రాజెక్టు వారిని సంప్రదించాలని సిడిపివో కోరారు. మే 3వ తేదీ లోపల దరఖాస్తు చేసుకునేం దుకు అవకాశం కల్పించడం జరిగిందని ఐసిడిఎస్ సిడిపివో తెలిపారు.

# అక్రమ ముగ్గురాయి తరలింపులో తీగలాగితే డొంక కదిలింది

(మిగతా IIవ పేజీలో)

తెలిపారు. అన్ని విధాలా ఎండీ ఆదేశాల మేరకు ఎటువంటి రాజకీయ ఒత్తిళ్లు, వ్యక్తిగత ప్రలోభాలు తలొగ్గక సుదర్శన్‌రెడ్డి మరికొందరు ప్రాథమిక విచారణ చేపట్టారని ఇంకా విచారణ జరుగుతోందన్నారు. కొన్ని రోజుల్లో పూర్తి వివరాలు తెలుపుతామన్నారు. అంతేకాకుండా శుక్రవారం ఉదయం కాటా నుంచి 2 లారీలు మళ్లీ అక్రమరవాణా చేస్తుండడంతో అక్కడ పని చేస్తున్న పోలీసులు స్టాక్ పాయింట్‌లో లోడును తిరిగి అక్కడే అన్‌లోడ్ చేశారని పలువురు ఆరోపిస్తున్నారు. ఏది ఏమైనా ఒక పక్కరాయి తరలింపుపై విచారణ జరుగుతుంటే మరో పక్క రాయి తరలింపుపై తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నాయి. తీగ లాగితే డొంక కదిలినట్లు వార్తా కథనానికి అవినీతి పరుల గుండెల్లో గుబులు పుట్టడంతో పాటు పల్వ రైజింగ్ యజమానుల వెన్నులో వణుకుపుడుతోందని పలువురు గుసగుసలాడుతున్నారు.

**అక్రమంగా తరలించిన ముగ్గురాయిని రికవరీ చేయండి**

అక్రమంగా దాదాపు 8వేల నుంచి 10వేల టన్నులు ముగ్గురాయిని తిరిగి పల్వరైజింగ్ మిల్లుల నుంచి రికవరీ చేసి ఏపీఎండీసీ స్టాక్ పాయింట్ వద్దకు చేర్చాలని ఎండీ వెంకట రెడ్డి ఆదేశించినట్లు విశ్వసనీయ సమాచారం. అంతేకాకుండా ఆమిల్లులను బ్లాక్ లిస్టులో పెట్టి చట్టపరమైన చర్యలు తీసుకొని చట్టవ్యతిరేక కార్యక్రమాలు జరగకుండా చట్టబద్ధమైన చర్యలు తీసుకొని శాశ్వతంగా ముగ్గురాయికి చట్ట భద్రత, పీడీ యాక్టులు, క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని అధికారులు హెచ్చరించినట్లు సమాచారం.

# శ్రీరామనవమి వేడుకల్లో వివాదాలు

చిట్వేలి, ఏప్రిల్ 28 ప్రభాతవార్త



చిట్వేలి మండల పరిధిలోని పోల్లో పల్లె గ్రామంలో శ్రీరామనవమి వేడుకల్లో భాగంగా రెండు వర్గాల మధ్య పెద్దఎత్తున వివాదం చోటు చేసుకొంది. కళ్యాణం, ఊరేగింపు పాత పద్ధతిలోనే జరగాలని ఒకవర్గం, మాకు అవి ఆమోదం కాదని మరోవర్గం పట్టుబడడంతో ఈ గొడవలు తీవ్రస్థాయికి చేరాయి. కాగా శుక్రవారం సిఐ విశ్వనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో మరో ముగ్గురు ఎస్ఐలతో కలిసి గ్రామంలో ఇరువర్గాల మధ్య గొడవలకు అడ్డుకట్ట వేశారు. ఇరువర్గాలవారు సమన్యాయంతో వ్యవహరించాలని సిఐ సూచించారు. గ్రామంలో సాదారణ పరిస్థితి నెలకొనేంత వరకు పోలీసుపికెట్ ఏర్పాటు చేస్తామని వారు అన్నారు.

# సిఆర్పీ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తా

రామాపురం, ఏప్రిల్ 28ప్రభాతవార్త:

మండలంలోని క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్ తమ సమస్యలు పరిష్కరిం చాలంటూ పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎం.వి. రామచంద్రారెడ్డికి రామాపురం మండలానికి చెందిన సిఆర్పీలు వినతిపత్రం సమర్పించారు. చాలా రోజులుగా తమ సమస్యలు పరిష్కారం కాలేదని వారు తెలిపారు. వెంటనే స్పందించిన రామచంద్రారెడ్డి సమస్యల పరిష్కారం కోసం తమ వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించిన శిల్పాకు అభినందనలు

మదనపల్లె, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :



ఇంటర్‌మీడియట్ పరీక్షా ఫలితాల్లో మదనపల్లెకు చెందిన విద్యార్థిని శిల్పా 991మార్కులతో రాష్ట్రస్థాయిలో రెండవ ర్యాంకు సాధించడం గర్వంగా ఉందని విజయభారతి ఇంగ్లీష్‌మీడియం స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.సేతు పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లా మదనపల్లెలోని శ్రీ జ్ఞానాంభిక డిగ్రీ కళాశాలకు చెంది న శిల్పా అనే విద్యార్థిని రాష్ట్రస్థాయిలో రెండవ ర్యాంకు సాధించారు. విజయ భారతి స్కూల్ పూర్వ విద్యార్థిని అయిన శిల్పా అత్యధిక మార్కులు సాధించి మదనపల్లె పట్టణ ఖ్యాతిని పెంచిందిదన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని శిల్పా మాట్లాడుతూ చక్కని విద్యాబోధన, అత్యుత్తమ క్రమశిక్షణతో శిక్షణ ఇచ్చే విజయ భారతిస్కూల్ ఉపాధ్యాయ విభాగం, విద్యాలక్ష్యాలను వివరించు కరస్పాండెంట్ సేతుసార్ చొరవతో మంచి ఫలితాలు సాధించడానికి కారణమని గర్వంగా ప్రకటించారు.

## ఆరోగ్యవరం డైరెక్టర్‌గా వెస్లి కొనసాగుతారు

కోర్టు ఆదేశాలు దిక్కరించిన నియామకం చెల్లదు : డాక్టర్ రిచర్డ్ వెల్లడి

మదనపల్లె, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :



ఆరోగ్యవరం మెడికల్ సెంటర్ డైరెక్టర్‌గా డాక్టర్ వెస్లినే కొనసాగుతారని, కోర్టు ఆదేశాలు దిక్కరించిన నూతన నియామకం చెల్లదని డాక్టర్ రిచర్డ్ వెల్లడించారు. శుక్రవారం మెడికల్ సెంటర్ ఆవరణంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ కోర్టు ఆదేశాల ప్రకారం ఎలాంటి సమావేశాలు జరపకూడదని ఆదేశాలు ఉన్నా నియామకాలు చేపట్టినట్లు ప్రకటనలు ఇవ్వడం కోర్టు ఆదేశాలను దక్కిరించడమే అన్నారు. సిబ్బందికి జీతాలు రాకుండా అడ్డుకోవడం దారుణమన్నారు. ఆరోగ్య వరం మెడికల్ సెంటర్ సిబ్బందిని, రోగులను, ప్రజలను గందరగోళంలో నెట్టివేసే విధంగా రాయలసీమ డయాసిస్ బిసప్ రెవరన్ ఐజాక్ వరప్రసాద్ చట్టవిరుద్ధ మైన ప్రకటనలు చేయడం మానుకోవాలన్నారు. డాక్టర్ వెస్లి క్షయవ్యాధి నివారణ, వ్యాక్సిన్ తయారి, నూతన రిచర్చ్‌లలో కీలకపాత్ర పోషించాడన్న విషయాన్ని తెలిపారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యవరం మెడికల్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ వెస్లికి మద్దతు ఇవ్వాలన్నారు.

## తీర్థయాత్రలకు స్పెషల్ ఆర్టీసి బస్సులు

మదనపల్లె, ఏప్రిల్ 28 ప్రభాతవార్త:

తీర్థయాత్రలకు వెళ్ళే ప్రయాణీకులకు స్పెషల్ ఆర్టీసి బస్సులు ఏర్పాటు చేయనున్నట్లు వన్‌డిపో మేనెజర్ ఎం.వెంకటరమణారెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. తీర్థయాత్రలకు వెళ్ళే వారికి సూపర్ లగ్జరీ బస్సును ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. మే 21న పుణ్యక్షేత్రాలకు వెళ్ళేవారికి బస్సు సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. ప్రతి ప్రయాణీకునికి రూ.2వేలు టికెట్టు ధర ఉంటుందన్నారు. నందలూరు, ఒంటిమిట్ట, దేవునికడప, బ్రహ్మంగారిమఠం, శ్రీశైలం, నందవరం, మహానంది, యాగంటి, రవ్వల కొండ, అహోబిలంకు వెళ్ళేవారికి బస్సు సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. ప్రయాణీకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## జగనన్నే మా భవిష్యత్తు, మానమ్మకం నువ్వే జగన్

రామసముద్రం, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :



మండలంలోని పెద్దకురప్పల్లె పంచాయితీ సర్పంచ్ రెడ్డెప్పనాయుడు, సర్దార్ బాషా ఆధ్వర్యంలో వైఎస్ఆర్ సిపి నాయకులు ప్రతి గడప గడపకు వెళ్ళి ముఖ్యమంత్రి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై వివరించారు. ఎలువానెల్లూరు పంచాయతీలో ఉదయ్‌శంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. నవరత్నాలు భాగంగా ప్రతి ఇంటిలో ఏ సమస్య ఉన్నా సచివాలయ వాలంటీర్‌స్‌చే సచివాలయ కన్వీనర్లకు చెప్పమని తెలిపారు. కార్యక్రమంలో షంషీర్, చంద్రశేఖర్ జాద్, అంబరీస్, చంద్ర, రాజన్న, ఆంజి, నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వృద్దుడు మృతి

మదనపల్లెక్రైం, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :



రోడ్డు ప్రమాదంలో ఓ వృద్దుడు మృతి చెందాడు. ఈ సంఘటన శుక్రవారం కురబల కోట మండలంలో చోటు చేసుకొంది. పోలీసుల కథనం మేరకు మండలం లోని మట్లివారిపల్లె పంచాయితీ రామిగానిపల్లె కు చెందిన రామిగాని రామ చంద్రారెడ్డి(77) వ్యవసాయం చేస్తుండేవాడు. ఈ నేపథ్యంలో రామిగానిపల్లెలో రోడ్డు దాటుతుండగా ఎదురుగా వస్తున్న ఓ ప్రైవేటు బస్సు ఢీ కొంది. ఈ ప్రమా దంలో రామచంద్రారెడ్డి బస్సుకింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. సమా చారం అందుకొన్న ముదివేడు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృత దేహాన్ని పరిశీలించారు. బస్సువేగంగా వస్తు వృద్ధుడిని ఢీ కొనడంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. రామచంద్రారెడ్డికి భార్య నారాయణమ్మ, నలుగురు పిల్లలు కలరు. ఈ ఘటన బాధిత కుటుంబంలో విషాదం నెలకొంది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసినట్లు ముదివేడు ఎస్ఐ సుకుమార్ తెలిపారు.

## అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

చాపాడు ఏప్రిల్ 28, ప్రభాతవార్త

చాపాడు క్లస్టర్ పరిధిలో మఠం మండలంలోని సోమిరెడ్డి పల్లె అంగన్వాడి కార్యకర్త, ఓసీలకు, మది రెడ్డి గారి పల్లె అంగన్వాడి సహాయ కురాలు ఎస్సీలకు, చాపాడు మండలంలోని తిప్పిరెడ్డిపల్లె గ్రామంలో అంగ న్వాడి సహాయకురాలు ఓసీలకు కేటాయించినట్లు చాపాడు అంగన్వాడి క్లస్టర్ సిడిపిఓ సావిత్రమ్మ తెలిపారు. అంగన్వాడి కార్యకర్తకు పదవ తరగతి ఉత్తీర్ణత, అంగన్వాడి సహాయకురాలకు ఏడవ తరగతి ఉత్తీర్ణత కలిగి ఉండడంతో పాటు స్థానిక వివాహితురాలై ఉండాలన్నారు. 21 సంవత్సరంల నుండి 35 సంవత్సరాల లోపు వయస్సు కలిగి ఉండాలన్నారు ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకొనుటకు మే నెల మూడో తేదీ చివరి రోజు , మే నెల 9వ తేదీన ఆయా రెవెన్యూ డివిజనల్ కార్యాలయాలలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే

చాపాడు ఏప్రిల్ 28, ప్రభాతవార్త



కులం .మత .వర్గ భేదాలు లేకుండా అందరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం దేనని మైదుకూరు ఎమ్మెల్యే రఘురామిరెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక భద్రిపల్లె . నర్రవాడ గ్రామాలలో ఇంటింటికి తిరిగి సమస్యలను తెలుసుకొని ఇంటికి చేకూరిన లబ్ధిని వివరిస్తూ గడపగడప కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు టి లక్ష్మయ్య. వైకాపా మండల కన్వీనర్ రాజ శేఖర్ రెడ్డి. అన్నవరం రామ్మోహన్ రెడ్డి తాసిల్దార్ సుభాని. ఎంపీడీవో శ్రీధర్ నాయుడు. వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రొద్దుటూరు అభివృద్ధే లక్ష్యం

మున్సిపల్ సాధారణ సమావేశంలో ఎమ్మెల్యే రాచమల్లు

ప్రొద్దుటూరు ఏప్రిల్ 28, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు అభివృద్ధి తమ ప్రధాన లక్షమని, ప్రొద్దు టూరు పురపాలక సంఘం చరిత్ర లో 98 కోట్లతో వెయ్యి పనులు పూర్తిచేసిన ఘనత ప్రస్తుత మున్సి పల్ పాలకమండలికే దక్కుతుం దని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయ సమావేశ భవనంలో చైర్పర్సన్ భీమునిపల్లి లక్ష్మిదేవి నాగరాజు అధ్యక్షతన శుక్రవారం మున్సిపల్ సాధారణ సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసీపీ అధికారం చేపట్టిన నాలుగేళ్ల కాలంలో పరిధిలో 624 మేజర్ పనులు, లక్ష రూపాయల నిధులతో సుమారు 400 పనులు పూర్తిచేసిన ఘనత చైర్పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు మున్సిపల్ వైస్ చైర్మన్‌లు పాతకోట బంగారు మునిరెడ్డి సిఎస్ ఖాజా మొహిదీన్ పాలకమండలి సభ్యుల పాలనలో దక్కిందన్నారు అభివృద్ధికి సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు సమా వేశంలో నాలుగవ వార్డు కౌన్సిలర్ వరికూటి ఓబులరెడ్డి పట్టణ ప్రణాళిక అధి కారి మునిరత్నంపై చేసిన ఆరోపణలపై స్పందిస్తూ అధికారులు ప్రజాప్రతినిధులను గౌరవిం చాలని ఇద్దరు సమన్వయంతో నడుచుకుంటేనే మున్సిపల్ అభివృద్ధి సాధ్య మని పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధులుగా అధికారుల దగ్గరికి వచ్చినప్పుడు సరైన సమాధానాలు చెప్పాలని, ఆ రీతిలో వ్యవహరించేందుకు మున్సిపల్ కమి షనర్ టౌన్ ప్లానింగ్ అధికారికి తర్ఫీదు ఇవ్వాలని ఆయన చురకలంటిచారు.

### 30 అంశాలపై ఏకగ్రీవ తీర్మాణం

పొద్దుటూరు మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగ రాజు అధ్యక్షతన శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయ సమావేశ భవనంలో సాధారణ సమావేశం నిర్వహించారు సమావేశంలో ప్రొద్దుటూరులో చేపట్టవలసిన పనులపై ముఖ్యంగా పట్టణంలో రోడ్ల కాలువలు పట్టణ సుందరీకరణ గాంధీ పార్క్ అభివృద్ధి అంశాలను పాలకమండలి దృష్టికి తెచ్చారు ఈ అంశాలన్నిటినీ మున్సిపల్ పాలకమండలి ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి మాట్లాడుతూ ప్రతి వార్డులో అభివృద్ధి పనులు చేపట్టామని నాలుగేళ్ల కాలంలో 98 కోట్లతో వెయ్యి పట్లు పూర్తి చేశామని చెప్పడానికి గర్వంగా ఉందన్నారు. అనంతరం నాలుగవ వార్డు కౌన్సిలర్ వరికూటి ఓబులరెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ రోడ్లపై అక్రమంగాఅపార్ట్మెంట్ నిర్మిస్తున్నారని టౌన్ ప్లానింగ్ అధికారికి మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేసినా ఎలాంటి ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేశారు అధికారిపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు. స్పందించిన టౌన్ ప్లానింగ్ అధికారి చట్ట ప్రకా రం చర్యలు తీసుకుంటున్నామని భవన నిర్మాణంలో ఎక్కడా ఆక్రమించ లేదని యజమానులు 5వ అంతస్తుకు టిడిఆర్ ద్వారా అనుమతులు పొంది నట్లు సమాధానం ఇచ్చారు సమావేశంలో మున్సిపల్ కౌన్సిలర్లు మున్సిపల్ ఇంజనీర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటి వద్దకే వైద్య సేవలు

కడప వైద్యవిభాగం, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:



ఇంటి వద్దకే వైద్య సేవలు అందించడం కోసం హ్యాపీ హోం కేర్ సర్వీసెస్ ఏర్పాటు అభినందనీయ మని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసరెడ్డి తెలిపారు. సామాన్య జబ్బులకు ఆసుపత్రికి వెళ్లలేని వారి కోసం హ్యాపీ హోం కేర్ ఏర్పాటు చేయడం సర్వీస్ సెంటర్ ఏర్పాటు చేయడం ఎంతో అభినంద నీయమని ఆయన పేర్కొన్నారు. శుక్రవారం రాజీవ్ మార్గ్ కట్టపైన శివ, చంటిల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హ్యాపీ హోం కేర్ సర్వీస్ సెంటర్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా టీడీపీ నేతలు ఆర్.శ్రీనివాసరెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, హరిప్రసాద్, లక్ష్మిరెడ్డి, మన్మోహన్‌రెడ్డి, ఎంఎం ఆసుపత్రి ఆర్థో స్పెషాలిటీ వైద్యులు అబిద్‌లు హాజరై మాట్లాడుతూ చిన్న చిన్న పరీక్షలకు, వ్యాధులకు హాస్పిటల్‌కు వెళ్లలేని వారికి ఇంటి వద్దకే వెళ్లి వైద్య సర్వీసు అందజేయాలని సర్వీస్ సెంటర్‌ను ఏర్పాటు చేయడం సామాన్య ప్రజలకు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఎంపీ సురేష్, యాటగిరి, కొమ్మల పాటి సురేష్, జయశేఖర్, న్యాయవాది ఆదిత్యరెడ్డి, మిత్రులు పాల్గొన్నారు.

## నేడు మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం

మదనపల్లె, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :

మున్సి పల్ కౌన్సి ల్ సాధారణ సమావేశం శనివారం ఉదయం 11గంటలకు జరుగుతుందని ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి కౌన్సిలర్లు, అధికారులు హాజరు కావాలన్నారు. సమావేశంలో ప్రజా సమస్యలపై చర్చించి అజెండాలో పేర్కొన్న అంశాలను ఆమోదించడం జరుగుతుందన్నారు. కౌన్సిలర్లు పట్టణంలో నెలకొన్న సమస్యలను కౌన్సిల్ దృష్టికి తెస్తే పరిష్కారానికి చర్యలు తీసుకొంటామన్నారు.

## హక్కుల రక్షణకై పోరాటానికి సిద్ధం కావాలి

మదనపల్లె, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :



కార్మిక హక్కుల రక్షణకై మరో చికాగో పోరాటానికి సిద్ధం కావాలని, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌ను రద్దుచేయాలని నియోజకవర్గ కార్యదర్శి దేవా, దేవేంద్ర, అధ్యక్షులు రెడ్డెప్ప తెలిపారు. శుక్రవారం ఏఐటియుసి ఆధ్వర్యంలో మేడేను జయప్రదం చేయాలని సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంట్రాక్టు, అవుట్‌సోర్సిం గ్ కార్మికులను రెగులర్ చేయాలని, 8గంటల పనిదినాన్ని రద్దు చేసి 12గంటలకు పెంచుతూ పార్లమెంటులో ప్రవేశ పెట్టిన చట్టాలను రద్దు చేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సంక్షేమాభివృద్ధికి కృషి చేయాలన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న స్కీమ్ కార్మికులను ప్రభుత్వ ఉద్యో గులుగా గుర్తించి సుప్రీంకోర్టు ప్రకారం వేతనం అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో అయూబ్, నరసింహులు, ఆంజినేయులు, దిలీప్, రాజు పాల్గొన్నారు.

## మదనపల్లెను జిల్లా కేంద్రంగా చేయడంలో అన్యాయం

జనసేన రాయలసీమ కోకన్వీనర్ రాందాస్‌చౌదరి

మదనపల్లె, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :



అన్ని అర్హతలు ఉన్న మదనపల్లెను జిల్లా కేంద్రంగా చేయడంలో తీవ్ర అన్యా యం చేశారని జనసేన పార్టీ రాయలసీమ కోకన్వీనర్ గంగారపు రాందాస్‌చౌదరి తెలిపారు. శుక్రవారం రూరల్ మండలంలోని కొత్తపల్లెలో జనంతో టీ జనసేన కార్యక్రమం నిర్వహించారు. ప్రజలతో మమేకంకావడానికి ఈ కార్యక్రమం నిర్వ హించి ప్రజాసమస్యలను అడిగితెలుసుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మదనపల్లె నియోజకవర్గ అభివృద్ధిలో ఎంతో వెనుకబడి ఉందన్నారు. ప్రజాసమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందన్నారు. సమావేశాల్లో మాత్రం అభివృద్ధి చేపడుతున్నట్లు ప్రకటనలు ఇస్తున్నారేతప్పా ఆచరణలో చేపట్టడం లేదన్నారు. ప్రాజెక్టుల నిర్మాణంలో కూడా మదనపల్లెకు మొండిచెయ్యి చూపారన్నారు. హంద్రీ–నీవా సమ్మర్‌స్టోరేజ్ ట్యాంకు నిర్మాణానికి బెడ్జెట్‌లో నిధులు కేటాయించకపోవడం అన్యాయమన్నారు. ఈ కార్య క్రమంలో నాయకులు జంగాల శివరామ్, అడపా సురేంద్ర, జగదీష్, గ్రానైట్‌బాబు, సనావుల్లా, జనార్థన్, రెడ్డమ్మ, లక్ష్మీపతి పాల్గొన్నారు.

## మండలంలో ముమ్మరంగా ఉపాధి పనులు

కలికిరి, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:



కలికిరి మండలంలో ఎంపీడీవో గంగయ్య ఆదేశాలతో ఏపీవో సుజాత పర్య వేక్షణలో ఉపాధి పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. మండలంలో సుమారుగా 1800 మంది కూలీలు రోజు ఉపాధి పనుల్లో పాల్గొని పనులు చేస్తున్నారు. గ్రామాల్లో క్యాటిల్ పాండ్, ఫిస్ పాండ్, సప్లై చానెల్ పనులు జరుగుతున్నాయి. పనులు లేవని కూలీలు వలసలు పోకుండా తమ గ్రామాల్లోని అధికారులు ఉపాధి పనులు కల్పిస్తూ వారిని ఆదుకుంటున్నారు. ఎండాకాలం కావడంతో కూలీలకు పనుల వద్దే అన్ని సౌకర్యాలు అధికారులు కల్పిస్తున్నారు. గ్రామాల్లో జరుగుతున్న పనులను ప్రతినిత్యం ఏపీవో సుజాత పరిశీలిస్తూ కూలీలకు ఉపాధి పనులపై అవగాహన కల్పిస్తున్నారు. శుక్రవారం మర్రికుంటపల్లి పంచాయతీలోని కొండ్రెడ్డి కుంటలో జరుగుతున్న ఫిష్‌పాండ్ పనులను ఏపీవో పరిశీలించారు. మర్రికుంట పల్లె పంచాయతీలో రోజు 150 మంది నుంచి 200 మంది కూలీలు ప్రతినిత్యం ఉపాధి పనుల్లో పాల్గొని పనులు చేస్తున్నారు. కార్యక్రమంలో టీఏలు మనోహర్, ఖాదర్‌బాషా, రవికుమార్, ఫీల్డ్ అసిస్టెంట్లు గిరిబాబు పాల్గొన్నారు.

## క్రమశిక్షణ పట్టుదలతోనే ఉత్తమ ఫలితాలు

ఎమ్మెల్సీ పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి

ప్రొద్దుటూరు ఏప్రిల్ 28, ప్రభాతవార్త



ప్రతి విద్యార్థిని క్రమ శిక్షణ పట్టుదలతో అభ్యసిస్తేనే తమ ఫలితాలు సాధించవచ్చని ఎమ్మెల్సీ పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి పేర్కొన్నారు శుక్రవారం స్థానిక గౌతమి మహిళా ఇంజనీరింగ్ కళాశాల నాలుగవ సంవ త్సరం విద్యార్థినులతో ఘనంగా నిర్వహించిన ఫేర్వెల్ వేడుకలలో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీనియర్ విద్యార్థినులు మరియు జూనియర్ విద్యార్థులు కలిసిమెలిసి స్నేహభావంతో మెలగాలని విద్య బోధించిన గురువులను ఎప్పటికీ మరువకూడదని సూచించారు ప్రతి విద్యా ర్థిని క్రమ శిక్షణ పట్టుదలతో విద్యను అభ్యసించినప్పుడే మెరుగైన ఫలితాలు సాధించ వచ్చని అప్పుడే జీవితంలో ఉన్నత స్థానానికి ఎదిగే అవకాశం ఉంద న్నారు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఉమాకాంతం మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యకి ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ కేసీ బాబమ్మ డైరెక్టర్లు నాగూరు రవీంద్రారెడ్డి కో డైరెక్టర్ శైలుషా ప్రకాష్ రావు అయ్యావారయ్య విజయలక్ష్మి విజయమ్మ అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## భూపేష్ ఆధ్వర్యంలో ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమం

జమ్మలమడుగు, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:



నూతన తెదేపా కార్యాలయంలో శుక్రవారం నియోజకవర్గ ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి అధ్యక్షతన ఇంటిగ్రేటెడ్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో ఆర్‌టీఎస్, ఐటీడీపీ, బీటీటీ, ఎంఎఎన్ఏ టీడీపీ, ఓటర్ వెరి ఫైడ్ హౌస్ మ్యాపింగ్ గురించి శిక్షణ కార్యక్రమం క్లస్టర్లకు, యూనిట్లకు, బూతు ఏజెంట్లకు, ఇన్‌ఛార్జిలకు శిక్షణ ఇచ్చారు. పార్టీ బలోపేతం గురించి చర్చించారు. సమావేశంలో భూపేష్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలకు పది నెలల సమయం ఉంది. రానున్న ఎన్నికల్లో ప్రతి నాయకుడు, కార్యకర్త సైనికుల్లా పని చేసి 2024లో చంద్రబాబునాయుడును సీఎం చేయాలని కోరారు.

## మేడేని జయప్రదం చేయండి : ఏఐటీయూసీ

జమ్మలమడుగు, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:



8 గంటల పని దినాల కోసం వీరోచిత పోరాటం చేసి సాధించుకున్న నేపథ్యంలో కార్మికులు మేడే ఉత్సవాలు నిర్వహించుకోవడం సంతోషించదగ్గ విషయ మని అన్ని కార్మిక సంఘాలు మేడే ఉత్సవాలను నిర్వహించుకోవాలని ఏఐటీ యూసీ పట్టణ ఉపాధ్యక్షులు ప్రసాద్ విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ నరేంద్ర మోదీ ప్రభుత్వం 44 కార్మిక చట్టాలు తీసుకువచ్చి ఇవాళ కార్మికులను నడ్డి విరిచే ప్రభుత్వం ఈ యొక్క మోదీ ప్రభుత్వం మరి రాష్ట్ర ప్రభుత్వంలో జగన్‌మోహన్ రెడ్డి చేస్తున్నాయని వారన్నారు. ఆశ అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని అనేక ఉద్యమాలు చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. సివిల్ సప్లైలో పని చేస్తున్న హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి వారికి పెన్షన్ సౌకర్యం కల్పించాలని వారన్నారు. అందే విధంగా కూలీల రేట్లు పెంచాలని వారు డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజనం కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ప్రతి ఆటో కార్మికునికి సబ్సిడీలో ఆటోలో అందజేయాలని వారు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సమా వేశంలో ఆటో యూనియన్ నాయకులు రమేష్, బాషా, హనుమంతు, ప్రభాకర్, సమ సమాజ సమితి నాయకులు శ్రీనివాసులు, హమాలీ వర్కర్లు, యూనియన్ అధ్యక్షులు అమీర్‌బాషా, ఖాదర్ హుసేన్ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

మైదుకూరు, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :



మైదుకూరు - ప్రొద్దుటూరు జాతీయ రహదారిలో ఫ్లై ఓవర్ బ్రిడ్జి దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలయ్యాయి. చాపాడు మండలం మొరాయి పల్లి గ్రామానికి చెందిన మూలే రామచంద్రారెడ్డి(48) వృత్తిరీత్యా బేల్దారి అతను తన పని ముగించుకొని బైక్ లో ఇంటికి తిరిగి వెళుతున్న సమయంలో లారీ ఢీ కొనడంతో చేయి విరిగింది. కాలుకు దెబ్బతగిలినట్లు స్థానికులు తెలిపారు. వెంటనే 108 అంబులెన్సు లో ప్రొద్దుటూరు ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించినట్లు తెలిపారు.

## పెద్దముడియం మండలంలో రేపు ఎమ్మెల్యే పర్యటన

జమ్మలమడుగు, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:

పెద్దముడియం మండలం సుద్దపల్లె గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఎమ్మెల్యే డా.సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించనున్నారు. సాయంత్రం 3 గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభమవుతుంది. ఎమ్మెల్యే గ్రామంలో గడప గడపకు తిరిగి ప్రజా సమస్యలను తెలుసుకుంటారు. ఈ కార్యక్రమంలో అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఎమ్మెల్యే వర్గాలు తెలిపాయి.

## ఆరోగ్యవరం నూతన డైరెక్టర్‌గా డాక్టర్ కెపి.రవీంద్ర

మదనపల్లె, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :



ఆరోగ్యవరం మెడికల్ సెంటర్ నూతన డైరెక్టర్‌గా డాక్టర్ కెపి.రవీంద్రను నియ మించారు. ఈ మేరకు శుక్రవారం ఏఎంసి గవర్నింగ్‌బాడి, రాయలసీమ డయాసీస్ సెంట్రల్ బోర్డు తీర్మాణం మేరకు డైరెక్టర్ నియామకాలు ప్రకటిం చినట్లు తెలిపారు. రాయలసీమ డయాసిస్ బిసెప్ దిరైట్‌ఆప్ రెవా డాక్టర్ పి.హైజర్ వరప్రసాద్ మాట్లాడుతూ ఆరోగ్యవరంలో ఎంతో చారిత్రాత్మకమైన వైద్యశాల, దేశంలోనే అతి ప్రతిష్టాత్మకమైన వైద్యసేవలను అందించిన సంస్థగా, ప్రత్యేకంగా క్షయరోగులకు విశిష్టమైన సేవలు అందించిన క్రైస్తవ వైద్యశాలగా ఆరోగ్యవరం మెడికల్ సెంటర్ పేరు పొందిందన్నారు. నూతన డైరెక్టర్ ఆధ్వర్యం లో వైద్యసేవలలో ఆరోగ్యవరం మెడికల్ సెంటర్ పూర్వవైభవం రావాలన్నారు. ఆయన నియామకం పట్ల పలువురు అభినందించారు.

## కెవికె నూతన పరిపాలన భవనమును ప్రారంభం

మైదుకూరు ఏప్రిల్ 28, ప్రభాతవార్త



వనిపెంట కృషి విజ్ఞాన కేంద్రం నందు నూతన పరిపాలన భవనం అంతర్జాల మాధ్యమం ద్వారా రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రులు కాకాని గోవర్ధన్‌రెడ్డి ప్రారంభోత్సవం చేశారు. రైతులకు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించి దిగుబడులను పెంచడంలో కేవీకేల పాత్ర గణనీయమైనదని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైయస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సిలర్ టి. జానకిరామ్ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరమును ఒక ఉద్యాన పంట సంవత్స రముగా ప్రకటించి ఆ పంటకు సంబంధించిన కార్య క్రమాలను నిర్వహిం చడం ద్వారా రైతులలో ఉద్యాన పంటల సాగుపట్ల ఆసక్తిని పెంచవచ్చు అన్నారు. కృషి విజ్ఞాన కేంద్రాల ద్వారా రైతు లకు విశ్వ విద్యాలయం మరింత చేరువైనదని ఆయన చెప్పారు. డాక్టర్ వైయస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం విస్తరణ సంచాలకులు డా.డి.కరుణశ్రీ, డాక్టర్ వైయస్సార్ ఉద్యాన విశ్వ విద్యాలయం రిజిస్టర్ డా.బి. శ్రీనివాసులు పాల్గొని ప్రసంగించారు. ప్రత్యక్షంగా కెవికె వనిపెంటలో ప్రారంభోత్సవ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్ర వేత్తలు డా.ఎమ్. హర్షిత శాస్త్రవేత్త (వృత్తిక శాస్త్రం) డా'' బి.ఎస్ కాంతి శ్రీ శాస్త్ర వేత్త (గృహ విజ్ఞాన శాస్త్రం) డా'' ఎస్. ఫిరోజ్ హుస్సేన్ శాస్త్రవేత్త (ఉద్యాన శాస్త్రం) కె.వి.కె అధినేత్రి డాక్టర్ ఎన్. విద్యా రాణి పాల్గొన్నారు. అభ్యుదయ రైతు బిజెపి రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులు బి.పి ప్రతాపరెడ్డి పాల్గొన్నారు.

## వైసీపీ నేతల దౌర్జన్యం పరాకాష్టకు చేరుతోంది

– టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి

కడప వైద్యవిభాగం, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:



బద్వేలులో వైసీపీ నేతల దౌర్జన్యం పరాకాష్టకు చేరిందని టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాస రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన విలేకరుల సమావేశం లో మట్లాడుతూ బద్వేలు మండలం చెన్నం పల్లె గ్రామం లో లక్ష్మీదేవి అనే మహిళ గత 15 సంవత్సరాలుగా నివాసం ఉంటున్న ఇంటిని దౌర్జన్యంగా వైసీపీ నాయకులు కూల్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంటిలో సామాన్లు బయట పడేసి విలువైన వస్తువులు చల్లాచెదురు చేసి భయ బ్రాంతులకు గురి చేయడం బాధాకరమన్నారు. దౌర్జన్యం చేసిన వైసీపీ గూండా లపై జిల్లా ఎస్పీ మరియు బద్వేలు ఆర్డీవో కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. నష్టపోయిన బాధితురాలికి ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించి ధ్వంసమైన ఇంటిని నిర్మించి ఇవ్వాలని శ్రీనివాసరెడ్డి డిమాండ్ చేశారు.

## 30న సగర (ఉప్పర) కులస్థుల ఆత్మీయ సమావేశం

ప్రొద్దుటూరు క్రైం, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:

శ్రీశ్రీశ్రీ భగీరథ మహర్షి జయంతి ఉత్సవాల సందర్భంగా ఈనెల 30వ తేదీ సగర (ఉప్పర) కులస్థుల ఆత్మీయ సమావేశం ఉదయం 9 గంటలకు ప్రొద్దుటూరులోని ఎన్‌జీవో హోం నందు జరుగుతుందని రాష్ట్ర నగర జేఏసీ స్టీరింగ్ కమిటీ ఛైర్మన్, కడప జిల్లా అధ్యక్షులు మాదాసు మురళీ తెలిపారు. ఈ సమావేశానికి విశిష్ట అతిథులుగా పట్నం కవిత (ఏఈఈ, ఆర్టీపీపీపీ), చిన్నపల్లి నాగరాజు సగర ముఖ్య అతిథులు జోడు విశ్వప్రసాద్ సగర, పంజగల మురళీ సగర, రాము సగర, సభాధ్యక్షులుగా మురళీ సగర, బండి కేశవనాథ సగర లు హాజరవుతారన్నారు. కార్యక్రమం అనంతరం సగర కుల ఉచిత వివాహ పరిచయ వేదిక ఉంటుందన్నారు. రాష్ట్రస్థాయిలో మొట్టమొదటి సారిగా సగర జేఏసీ ఆధ్వర్యంలో కడప జిల్లా సగర సంఘం కార్యాలయంలో వివాహ వేదిక ఏర్పాటు చేయ డం జరిగిందన్నారు. అభ్యర్థులు మరింత సమాచారం కోసం 9290181679 నంబరు సంప్రదించాలని తెలిపారు.

## నేటి నుంచి ఇంటర్ ఫెయిల్ అయిన విద్యార్థులకు తరగతులు

పెండ్లిమర్రి, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:

మార్చి నెలలో నిర్వహించిన ఇంటర్ పబ్లిక్ పరీక్షల్లో అనుత్తీర్ణులైన వారికి సంబంధిత సబ్జెక్టులలో శనివారం నుంచి తరగతులు నిర్వహిస్తున్నట్లు పెండ్లిమర్రి ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్ తెలిపారు. మార్కుల ఇంప్రూమెంట్ కోసం పరీక్షలు రాసే విద్యార్థులు ఈ తరగతులను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## సీఆర్‌పీల సేవలు మరువలేనివి

కడప ఎడ్యుకేషన్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:

క్లస్టర్ రీసోర్స్ పర్సన్ (సీఆర్‌పీ) సేవలు మరువలేనివని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల జయనగర్ కాలనీ ప్రధానోపాధ్యాయులు భాగ్యవతి పేర్కొన్నారు. వరికుంట రామ్మోహన్ సీఆర్‌పీ సేవలు మరువలేనివని, గత 12 సంవత్సరాలుగా క్లస్టర్ పరిధిలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకు ఆయన చేసిన సేవలు కొనియాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 25 ఏళ్ల నిరీక్షణ తరువాత 1998 డీఎస్సీలో ఉద్యోగం రావడం వల్ల పాఠశాలను వదిలి వెళ్లాల్సి వచ్చిందని తెలిపారు. ఈ సందర్భంగా రామ్మోహన్ మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా కడప మండల విద్యాశాఖ అధికారి పాలెం నారాయణ సహకారం ఈ పాఠశాలలో పని చేసిన ఉపాధ్యాయులందరూ అందించిన సహకారంతో చక్కగా పని చేశానని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మా నమ్మకం, మా భవిష్యత్ నువ్వే జగనన్న

రామసముద్రం, ఏప్రిల్ 28 ప్రభాతవార్త



రామసముద్రం మండలంలోని జగనన్నే మాభవిషత్తు కార్యక్రమాన్ని నిర్వ హించిన పెద్దకుర పల్లెసర్పంచ్, రెడ్డెప్పనాయుడు, సర్దారబాషా ఆధ్వర్యంలో తిరుమలరెడ్డిపల్లె గ్రామంలో పాల్గొన్నా వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది. ఎలవానెల్లూరు గ్రామ పంచాయతీలో ఉదయ్ శంకరెడ్డి ఆధ్వ ర్యంలో ప్రతి గడప గడపకు వెళ్లి జగన్ మోహనరెడ్డి చేస్తున్నా అభివృది గురించి వివరించిన నాయకులు, దాసర్లపల్లె, నాగరాజ, మండల మాల మహానాడు అధ్యక్షులు అంబరీష్, కేశవ నాయకులు కార్యకర్తలు,ఆధ్వర్యంలో గడప గడప కు వెళ్లినవరత్న పథకాలు, అమలుచేస్తున్నామని, ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని, మళ్ళీ మళ్ళీముఖ్య మంత్రిని చేసుకున్నాము అనిఅన్నారు, కార్య క్రములో, సచివాలయ కన్వీనర్ గృహసారదులు, పాల్గొన్నారు నాయకులు, వాలంటరీలు మొత్తం సిబ్బంది కలిసి ప్రతి ఇంటిని జగనన్న మా నమ్మకం నువ్వేజగన్ అన్న, కార్యక్రమంలో బాగంగా నవరత్నాలు భాగంగా ప్రతి ఇంటి లో ఏ సమస్య ఉన్నా సచివాలయ వాలంటరీస్ ద్వారా సచివాల కన్వీనర్ కు చెప్పమని ఇంకా ఏవైతే పథకాలు రాకపోతే మన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి ఎంపి, మిథున్ రెడ్డి,నియోజక వర్గం ఎమ్మెల్యే నవాజ్ భాష గారి దృష్టికి తీసుకువెళ్తామని సచివాలయ కన్వీనర్ తెలపడం జరిగింది, ఈకార్యక్రమంలో, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు,

## 30న ప్రొద్దుటూరులో జిల్లాస్థాయి సీనియర్ అథ్లెటిక్స్ పోటీలు

ప్రొద్దుటూరు అర్బన్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త

భాషా అథ్లెటిక్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 30న ఉదయం 9:30 నిమిషాలకు అనిబిసెంట్ మున్సిపల్ హై స్కూల్ ఆట స్థలములో సీనియర్ విభాగంలో స్త్రీ పురుషులకు 100 మీ, 200 మీ, 400మీ, 800 మీ, లాంగ్ జంప్, ట్రిపుల్ జంప్, హైజంప్, షాట్ పుట్, డిస్కస్ త్రో జిల్లాస్థాయి పందెములు నిర్వహించబడునని ఇందులో కడప జిల్లా వారు ఎవరైనా పాల్గొనవచ్చునని ప్రతిభ కనబరిచిన వారిని మే నెల 5వ తేదీ ఆచార్య నాగార్జున యూనివర్సిటీ గుంటూరులో నిర్వహించబడే స్టేట్ సీనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్‌కు ఎంపికగా చేపడుతారని 18 సంవత్సరములు వయసు నిండిన వారు మాత్రమే పాల్గొనవలెనని వయస్సు ధ్రువీకరణ కొరకై ఆధార్ కార్డు తమ వెంట తెచ్చి నిర్వాహకులకు సమర్పించవలసి ఉంటుందని విజేతలకు ప్రశంసా పత్రాలు బహూకరించబడతాయని భాషా అథ్లెటిక్స్ ఫౌండేషన్ కార్యదర్శి వై అహ్మద్‌భాషా ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలకై 9949686586, 8019880995 ను సంప్రదించాలన్నారు.

## ఎయిర్ ఫోర్స్ ఉద్యోగ అవకాశాలపై సెమినార్

**బద్వేలు, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :**




ప్రస్తుత యుగంలో విద్యార్థులు ఉత్తమ విద్యతో పాటు తెలివితేటలు, నైపుణ్యం, భవిష్యత్తు ప్రణాళికలు కలిగి ఉండాలని హైదరాబాదుకు చెందిన ఎయిర్ వింగ్ కమాండింగ్ రిక్రూట్‌మెంట్ అధికారి సజ్జా చైతన్య అన్నారు. పట్టణంలోని రాచపూడి నాగభూషణం కళాశాల ఆధ్వర్యంలో రాఘవేంద్ర గ్రాండ్ కన్వెన్షన్ హాల్ లో ఎయిర్ ఫోర్స్ ఉద్యోగ అవకాశాలపై సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎయిర్ ఫోర్స్ డిఫెన్స్ విభాగంలో ఉద్యోగ అవకాశాలపై విద్యార్థులు మంచి చదువులతో పాటు తెలివితేటలు పెంచుకుంటే సులభతరం అన్నారు. అగ్నిపథ్, అగ్నివీర్ ఉద్యోగాలు విద్యార్థులకు అమృత సంజీవని అన్నారు. ఉద్యోగ సాధనకు ఒక వైపు చదువుతూనే మరో వైపు ఉపాధితో ఆర్థికంగా స్థిరపడవచ్చున్నారు. దరఖాస్తు చేయడం, పరీక్ష విధి విధానాలు, వేతనాలు, సౌకర్యాలపై విద్యార్థులకు వివరించారు. ఇంటర్మీడియేట్, డిగ్రీ, పీజి విద్యార్థులకు వారి స్థాయిని బట్టి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. చదువుతో పాటు ఎన్‌సిసిలో కూడా నైపుణ్యం పెంచుకుంటే పోటీ యుగంలో ముందుకెళ్ళవచ్చన్నారు. కళాశాల పరిపాలనాధికారి రాచపూడి సాయి కృష్ణ మాట్లాడుతూ అబ్దుల్ కలాం, సుష్మ స్వరాజ్ లాంటి మహనీయులు కూడా విద్యార్థి దశలో ఎన్‌సిసిలో నైపుణ్యం సాధించారన్నారు. ఉజ్వల భవిష్యత్తుతో పాటు దేశ భక్తి భావనలు పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎంప్లాయ్‌మెంట్ అధికారి దీప్తి, జిల్లా యువజన సర్వీస్ శాఖ అధికారి సాయి గ్రేస్, ప్రిన్సిపాల్ చిన్ని సత్యనారాయణ, ఎయిర్ వింగ్ అధికారి అనీత్ శర్మతో పాటు నర్సింగ్, కళాశాల అధ్యాపక బృంధం మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## భద్రకాళి అమ్మవారికి శుక్రవార పూజలు

**చిట్వేలి, ఏప్రిల్ 28 ప్రభాతవార్త**



చిట్వేలి గ్రామ పరిధిలోని పాతచిట్వేలి నందు వెలసిన శ్రీభద్రకాళి సమేత వీరభద్రస్వామి ఆలయంలో శుక్రవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుంకుమార్చన, దీప, దూప నైవేద్య మంగళహారతి తదితర ప్రత్యేక పూజలను అర్చకులు నృత్యంజయ చేపట్టారు. మహిళలు, భక్తులు పెద్దఎత్తున పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## వీరభద్రాలయంలో ఘనంనగా రాహుకాల పూజలు

**రాయచోటి టౌన్, ఏ ప్రిల్ 28ప్రభాతవార్త:**



పట్టణంలోని భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో శుక్రవారం రాహుకాల పూజలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఛైర్మెన్ పోలంరెడ్డి విజయమ్మ, ఆలయ ఈవో డి.వి. రమణారెడ్డిల ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు క్రిష్ణయ్య స్వాములు, శ్రీభద్రకాళి అమ్మవారిని వివిధ రకాల పుష్పాలు, పట్టు వస్త్రాలతో సర్వాంగ సుందరంగా అలంకరించి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అనంతరం రాయచోటి పట్టణంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన మహిళ భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి వచ్చి భద్రకాళి అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, కుంకుమార్చనలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో రాహుకాల పూజలను చేపట్టారు. ఈ సందర్భంగా రాహుకాల పూజల విశిష్టత గురించి అర్చకులు భక్తులకు తెలియజేసి తీర్థప్రసాదాలను అందజేశారు.

## ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఆదర్శ జూనియర్ కళాశాల జయభేరి

**చిన్నమండెం, ఏప్రిల్ 28ప్రభాతవార్త:**



స్థానిక ఆదర్శ జూనియర్ కళాశాల ఇంటర్మీడియట్ మొదటి, రెండవ సంవత్సరం విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో జయభేరి మ్రోగించారని కళాశాల ప్రిన్సిపల్ వి.రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ ఫలితాల్లో విజయం సాధించిన విద్యార్థులను, కళాశాల సిబ్బందిని ప్రిన్సిపల్ అభినందించారు.

## దొండ్లోపల్లెలో పాఠశాల వార్షికోత్సవం

**పుల్లంపేట, ఏప్రిల్ 28 ప్రభాతవార్త**



దొండ్లోపల్లె ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ తమ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు ఎంతో నైపుణ్యంతో చెప్పిందే తడవుగా విద్యనభ్యసిస్తూ ముందంజలో ఉంటారని పేర్కొన్నారు. ఎంఇఒ రంగనాథయ్య మాట్లాడుతూ దొండ్లోపల్లె పాఠశాల విద్యార్థిని విద్యార్థులు అన్నిరంగాల్లోను మంచి ప్రతిభ కలవారన్నారు. ఈ సందర్భంగా వార్షికోత్సవ సమావేశంలో విద్యార్థులు డ్యాన్స్ తదితర కార్యక్రమాలను నిర్వహించారు. పోటీల్లో గెలుపొందినవారికి ఎంఇఒ రంగనాథయ్య బహుమతులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాఠశాల కమిటి, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

**హెచ్‌డిసి కాలనిలో...**

పుల్లంపేట మండలం జాగువారిపల్లె పంచాయతి హెచ్‌డిసి కాలని ఎలిమెంటరి పాఠశాల వార్షికోత్సవాన్ని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హైమావతి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా పురస్కరించుకొని విద్యార్థిని విద్యార్థులు పలురకాల పోటీలను నిర్వహించడం జరిగిందని ఆమె పేర్కొన్నారు. పోటీల్లో గెలుపొందినవారికి బహుమతులు పంపిణీ చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటి విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయునిలు తదితరులు పాల్గొన్నారు.

## బీసీల పట్ల వైకాపా, టీడీపీలది కపటప్రేమ

**– బీసీల నిజమైన నేస్తం కాంగ్రెస్ పార్టీ ఒకటే**

**వేంపల్లె, ఏప్రిల్ 28, ప్రభాతవార్త :**



బీసీల పట్ల వైకాపా, టీడీపీలది కపటప్రేమ అని, బీసీల నిజమైన నేస్తం ఒక్క కాంగ్రెస్ పార్టీనే అని కాంగ్రెస్ రాష్ట్ర మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 1970లో జీవో నెం. 1793 ద్వారా సమైక్యాంధ్రప్రదేశ్‌లో కాసు బ్రహ్మానందరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే కాంగ్రెస్ పార్టీ బీసీలకు విద్య, ఉద్యోగాలలో 25శాతం రిజర్వేషన్లు కల్పించిందన్నారు. అప్పటికి తెదేపా, వైకాపాలు పుట్టలేదన్నారు. అలాగే 1993లో కోట్ల విజయభాస్కర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు బీసీలకు స్థానిక సంస్థల్లో 34శాతం రిజర్వేషన్లు కాంగ్రెస్ పార్టీ కల్పించిందన్నారు. ఎస్సీ, ఎస్టీలతో పాటు బీసీ విద్యార్థులకు ఫీజు రీఎంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్, తదితర పథకాలను 2008లో వైఎస్ఆర్ ముఖ్య మంత్రిగా ఉన్న హయాంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిందన్నారు. ఇప్పటికైనా బీసీల పట్ల మొసలికన్నీరు కార్చడం మానుకోవాలని టీడీపీ, వైఎస్ఆర్‌సీపీలకు తులసిరెడ్డి సూచించారు.

## తోట శివసాయిచే మంత్రికి ఘనసన్మానం

**రైల్వేకోడూరు, ఏప్రిల్ 28 ప్రభాతవార్త**



రైల్వేకోడూరుకు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి, అన్నమయ్య జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డికి రైల్వేకోడూరు శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు, వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, ఉపసర్పంచ్ తోట శివసాయిలు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రికి తోట శివసాయి, గంగమ్మతల్లి జాతరను పురస్కరించుకొని వైసిపి నాయకులకు, పార్టీలకతీతంగా భారీ భోజన ఏర్పాట్లు చేశారు. అనంతరం మంత్రి గోవర్ధన్‌రెడ్డి తోట శివసాయి బ్రదర్స్‌ను అభినందనలతో ముంచెత్తారు.

## భూసార పరీక్ష కేంద్రాన్ని అద్భుతంగా నిర్మించారు : మంత్రి కాకాని

**రైల్వేకోడూరు, ఏప్రిల్ 28 ప్రభాతవార్త**



రైల్వేకోడూరు మండలంలోని ఎంపిడిఒ కార్యాలయ ప్రాంగణంలో వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి ఆధ్వర్యంలో నిర్మించిన భూసార పరీక్షల కేంద్రాన్ని మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి ప్రారంభించారు. అదేవిధంగా ప్రారంభం అనంతరం ఆయన మాట్లాడుతూ నిర్మాణాలు అద్భుతంగా చేపట్టారని, రైతులకు అందుబాటులో ఉండి చక్కటి సేవలను అందజేయాలని అన్నారు. అదేవిధంగా రానున్న రోజుల్లో రైతులకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ఈ ప్రాంతం నుండే చక్కటి సేవలను అందించి ప్రభుత్వానికి మంచిపేరు తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొల్లం గంగిరెడ్డి, మార్కెట్‌కమిటి ఛైర్మన్ ముద్దలూరు సుబ్బరామరాజు, సుదర్శన్‌రాజు, సుధాకర్‌రాజు, సర ్పంచ్‌లు నాయిని హరిక్రిష్ణారెడ్డి, దార్ల చంద్రశే ఖర్, యజ్ఞం చంద్రశేఖర్, బుల్లెట్ శివ, రమణారెడ్డి, రాజారెడ్డి, మల్లు క్రిష్ణారెడ్డి, దామర్ల సిద్దయ్య, బత్తల సుబ్రమణ్యం, వైఎస్ అన్వర్‌బాషా, వైఎస్ కరిముల్లా, రవూఫ్, రమేష్, కొప్పల శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీటెక్ రవీంద్రారెడ్డిని విమర్శించే నైతికహక్కు జడ్పీటీసీకి లేదు

**– టీడీపీ మండల కన్వీనరు రామమునిరెడ్డి**

**వేంపల్లె, ఏప్రిల్ 28, ప్రభాతవార్త :**



మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవీంద్రారెడ్డిని విమర్శించే నైతికహక్కు జడ్పీటీసీ రవికుమార్‌రెడ్డికి లేదని టీడీపీ మండల కన్వీను రామమునిరెడ్డి అన్నారు. శుక్రవారం వేంపల్లెలోని టీడీపీ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. మాజీమంత్రి వైఎస్ వివేకానందరెడ్డిని కాంగ్రెస్ హయాంలో ఏటీఎం లాగ జడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి వాడుకుని ఇప్పుడు ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డికి వత్తాసు పలకడం శోచనీయం అన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో జడ్పీటీసీ సభ్యుడు రవికుమార్‌రెడ్డి కడప, హైదరాబాదులో వివేకానందరెడ్డి వెనుకే ఉండి అక్రమ సంపాదన కూడ పెట్టడం జరిగిందన్నారు. వివేకానందరెడ్డి ద్వారా కార్యకర్తలకు, నాయకులకు ఏఒక్కరికీ ఛాన్స్ ఇవ్వకుండా అన్నిపనులు జడ్పీటీసీనే చేయించుకుంటూ ఆధిపత్యాన్ని కొనసాగించినట్లు చెప్పారు. ప్రస్తుతం వివేకానందరెడ్డి హత్యకు గురైతే ఆయన కుమార్తెకు మద్దతు తెలపకుండా ఎంపీ అవినాష్‌రెడ్డికి వత్తాసు పలకడం దుర్మార్గమైన చర్య అన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే జడ్పీటీసీ సంపాదించిన అక్రమ ఆస్తులపై విచారణ చేయిస్తామని తెలిపారు. ఎంపీ ఆణిముత్యం అని జడ్పీటీసీ ఎలా చెప్తారని ప్రశ్నించారు. మానవత్వం లేకుండా మాట్లాడటం జడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి చెల్లు అన్నారు. దేశంలోనే అత్యున్నత దర్యాప్తు సంస్థ సీబీఐ అని, ఎవరు దోషి, నిర్దోషి అనేది తేల్చడం జరుగుతుందని తెలిపారు. అవాస్తవ ఆరోపణలు మానుకోవాలని కోరారు. విలేకర్ల సమావేశంలో మైనార్టీ మండల కన్వీనరు తెలంగాణ వలి, నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షుడు నాగభూషణంరెడ్డి, సీనియర్ నాయకులు పాపిరెడ్డి, యూనిట్ సభ్యుడు జబీవుల్లా, ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షుడు మేదర రవికుమార్‌రెడ్డి, మహమ్మద్, ఇనయతుల్లా, దక్కారమేష్, వీరభద్ర, ఈశ్వరయ్య, వెంకటయ్య, గోగుల మారుతి, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## రాజంపేట జూనియర్ న్యాయమూర్తిగా కె.లతకు అదనపు బాధ్యతలు

**నందలూరు, ఏప్రిల్ 28 ప్రభాతవార్త**



నందలూరు ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు నందు పనిచేస్తున్న జూనియర్ సివిల్ న్యాయమూర్తి కె.లతకు రాజంపేట జూనియర్ సివిల్ న్యాయమూర్తిగా, అడిషనల్ ఇన్‌ఛార్జిగా నియమితులయ్యారు. ఇందులో భాగంగా రాజంపేట కోర్టు పరిధిలోని పోలీసు అధికారులతో క్రైమ్ మీటింగ్ నిర్వహించారు. మేనెల 13న జరిగే జాతీయ లోక్‌అదాలత్‌లకు సంబంధించిన రాజీపడదగిన క్రిమినల్ కేసులు పరిష్కరించాలని తెలియజేశారు. జాతీయ లోక్‌అదాలత్‌కు సంబంధించిన ప్రతిదినం ప్రీ లోక్ అదాలత్ సిట్టింగ్స్ నిర్వహించడం జరుగునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మన్నూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కె.పుల్లయ్య, రాజంపేట టౌను సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నరసింహారావు, మన్నూరు ఎస్ఐ బత్సవత్సలం, కోర్టు పోలీసులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మంగారి ఆరాధనకు ప్రత్యేక బస్సులు

**– ఆర్టీసి డిఎం శ్రీనివాసరావు**

**బద్వేలు అర్బన్, ఏప్రిల్ 28 ప్రభావార్త :**



నేటి నుండి మే నెల 1వ తారీఖు వరకు బ్రహ్మంగారి మఠంలో జరగనున్న బ్రహ్మంగారి ఆరాధన ఉత్సవాలకు బద్వేలు బస్ స్టేషన్ నుండి బ్రహ్మంగారి మఠానికి 12 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయడం జరిగిందని, కావున భక్తాదులందరూ బ్రహ్మంగారి ఆరాధన ఉత్సవాలలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆర్టీసి డిఎం శ్రీనివాసరావు తెలిపారు. ఆర్టీసి బస్సులలో ప్రయాణం సురక్షితం అని, ప్రయాణికులను సురక్షితంగా గమ్యం చేర్చే విధంగా ఆర్టీసి యాజమాన్యం బాధ్యత తీసుకుంటుందన్నారు. కావున ప్రతి ఒక్కరూ ఆర్టీసి బస్సులలోనే ప్రయాణం చేయాలని వారు తెలిపారు.

## వాసవీ మాతాకు విశేష పూజలు

**బద్వేలు అర్బన్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :**



శ్రీ కన్యకా పరమేశ్వరీ జయంతి పురస్కరించుకొని ముందస్తుగా శుక్రవారం ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి. సుబ్బారావు, సెక్రటరి కొలిశెట్టి నాగరాజ మరియు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో తెల్లవారుజామునే వాసవీ మాత అమ్మవారికి ఆలయ పూజారి సుబ్రమణ్యం ఆధ్వర్యంలో వివిధ రకాల ప్రత్యేక పూజలను శాస్రోక్తంగా నిర్వహించారు. పలువురు భక్తులు వాసవీ మాతాను దర్శించుకొని భక్తి శ్రద్దలతో కాయా కర్పూరం సమర్పించుకొని తమ మొక్కులను తీర్చుకున్నారు. భక్తులకు కమిటీ సభ్యులు ప్రత్యేక తీర్థ ప్రసాదాలు అందజేశారు.

**దుర్గమ్మకు విశేష పూజలు :**

పట్టణంలోని పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో వెలసిన శ్రీ కనక దుర్గమ్మ అమ్మవారికి శుక్రవారం తెల్లవారుజాము నుండే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు, మార్కెట్ యార్డు డైరెక్టర్ పబ్బుతి చంద్రశేఖర్, సబ్ జైల్ సూపరిండెంట్ శ్రీహరి, వడ్లపూటి నాగభూషణంతో పాటు పలువురు కమిటీ సభ్యులు ప్రత్యేక తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## అర్హులైన పేదలకు అసైన్డ్ భూములు పంపిణీ చేయాలి

**రాజంపేట అర్బన్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త**

రానున్న అసైన్‌మెంట్ కమిటీల్లో అర్హులైన పేదలకు భూములు మంజూరు చేయాలని లేదంటే భూపోరాటాలు చేస్తామని ఏపి వ్యవసాయ కార్మికసంఘం స్పష్టం చేసింది. ఈ మేరకు బికెఎంయు జిల్లా అధ్యక్షులు పండుగోల మణి ఆధ్వర్యంలో స్థానిక తహశిల్దారు కార్యాలయం వద్ద పేదలు ఆందోళన వ్యక్తం చేశారు. పేదలకు భూములు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు రెవెన్యూ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా పండుగోల మణి, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఎం.శివరామకృష్ణదేవర మాట్లాడుతూ జగన్ హయాంలో పేదలకు సెంటు భూమి ఇచ్చిన పాపాన పోలేదని పేర్కొన్నారు. అధికారపార్టీ నేతలు మాత్రం వందలాది ఎకరాల భూములు ఆక్రమించి సాగు చేస్తున్నారన్నారు. 8వ విడత అసైన్‌మెంట్‌లో పేదలకు భూములు పంచకపోతే పంపిణీ చేస్తున్న భూముల్లో ఎర్రజెండాలు నాటుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి గుడిసె నరసింహులు, ఉపాధ్యక్షుడు నరసింహులు, సహాయ కార్యదర్శి కోడూరు రవి, వెంకటసుబ్బమ్మ, సీతారాం పురం దళితలు పాల్గొన్నారు. అనంతరం తహశిల్దారు సుబ్రమణ్యంరెడ్డిని కలిసి అర్హులైన పేదలకు భూములు మంజూరు చేయాలని వినతిపత్రాన్ని అందజేశారు.

## దాతల సేవలు అభినందనీయం

**– రూరల్ ఎస్ఐ చంద్రశేఖర్**

**బద్వేలు అర్బన్, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :**



వేసవి కాలం ప్రారంభం నుండి బద్వేలు పట్టణంలోని సిద్దవటం రోడ్, మైదుకూరు రోడ్‌లో దాతల సహకారంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాల వద్ద వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి రోజూ దాతల సహకారంతో మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీర్చడం ఎంతో సంతోషకరం అని రూరల్ ఎస్ఐ చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం ఆర్యవైశ్య ప్రముఖులు రాచపూడి వెంకట రత్నం, మురారిశెట్టి వెంకటేశ్వర్లు, ఆవోపా జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ యల్లనూరు వెంకట రమణ, బొమ్మిడాల సుబ్బరాయుడు సహకారంతో సుమారు 600 మందికి పైగా మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని ఎస్ఐ చంద్రశేఖర్ చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం ఎస్ఐ చంద్రశేఖర్ పలువురు దాతలను శాలువాలతో సత్కరించి వారిని అభినందించారు. పట్టణానికి వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజల దాహార్తి తీర్చుట కొరకు సహృదయంతో ప్రతి రోజూ మజ్జిగ వితరణకు సహకరిస్తున్న దాతల సేవలను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో వాసవీ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ సిద్దయ్య, ట్రెజరర్ పెసల సుధాకర్, ఉరిమి నాగేంద్రతో పాటు పలువురు పాల్గొన్నారు.

**అన్నం పరబ్రహ్మ స్వరూపం :**

అన్నం పరబ్రహ్మ స్వరూపం అని వాసవీ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ అనుమలశెట్టి సిద్దయ్య, ట్రెజరర్ పెసల సుధాకర్ అన్నారు. గురువారం కీ॥శే॥ పరిటాల సుబ్బరాయుడు ద్వితీయ వర్ధంతి సందర్భంగా మైదుకూరు రోడ్‌లోని చలివేంద్రం వద్ద పలువురు ప్రజలకు అన్నదాన కార్యక్రమాన్ని వారి కుమారులు పరిటాల వెంకట సుబ్బయ్య, సురేష్‌బాబు కుటుంబ సభ్యుల చేతుల మీదుగా నిర్వహించారు. ప్రజలు అన్నదానం, మజ్జిగ వితరణ కార్యక్రమం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## మొదటి సంవత్సరం ఇంజనీరింగ్ ఫలితాలలో మెరిసిన శ్రీసాయి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు

**రాయచోటి, ఏప్రిల్ 28ప్రభాతవార్త:**



అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీసాయి ఇంజనీరింగ్ కళాశాల ప్రథమ సంవత్సరం ప్రథమ సెమిస్టర్ ఫలితాల యందు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి యూనివర్శిటీ స్థాయిలో అత్యధిక శాతం మార్కులు సాధించారు. ఈ సందర్భంగా శ్రీసాయి విద్యాసంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్‌రెడ్డి మాట్లాడు తూ ఎప్పటిలాగే ప్రథమ సంవత్సర ఫలితాలు యందు కూడా కళాశాల విద్యార్థిని విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనపరిచి యూనివర్శిటీ పరిధిలో కళాశాలను అగ్రస్థానంలో నిలబెట్టారని తెలియజేస్తూ విద్యార్థినీ విద్యార్థులను, కళాశాల అధ్యాపకుల ను అభినందించారు. ప్రథమ సంవత్సరం ప్రథమ సెమిస్టర్ ఫలితాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో కె. సాఫీయా 89.44 శాతం తో మొదటి ర్యాంకు పఠాన్ ముస్కాన్, నీలి తేజస్విని 88.3 శాతంతో రెండవ ర్యాంకు షేక్ సానా షాజియా 87.89 శాతంతో మూడవ ర్యాంకు, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం నుంచి షేక్ హుమేర 92.33 శాతంతో మొదటి ర్యాంకు, గురు సాయిచరణ్ 87.89 శాతంతో రెండవ ర్యాం కు, విజయలక్ష్మి 81.22 శాతంతో మూడవ ర్యాంకు సాధించారని తెలియజేశారు. ఫలితాల యందు ఉత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థిని విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. బాలాజీ, సైన్స్ అండ్ హ్యుమానిటీస్ విభాగాధిపతి డాక్టర్ ఎన్. నాగేంద్ర, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగాధిపతి శుభహన్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ఎ. కార్తికేయన్ వివిధ విభాగాల అధిపతులు,

## త్వరితగతిన అభివృద్ధి పనులు పూర్తి చేయండి

**వేంపల్లె, ఏప్రిల్ 28, ప్రభాతవార్త :**



మండలంలోని వివిధ అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జడ్పీటీసీ సభ్యుడు ఎం.రవికుమార్‌రెడ్డి, సర్పంచి ఆర్.శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు, ప్రజాప్రతినిధులతో వారు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం పట్ల చిత్తశుద్ధి వహిస్తూ.. నవరత్నాల్లోని పేదలందరికీ ఇళ్ల పథకాన్ని శ్రీకారం చుట్టిందన్నారు. అందులో భాగంగా జగనన్న కాలనీల్లో ఏర్పాటైన ఇళ్ల నిర్మాణాలను లబ్ధిదారులు జూన్ నెల ఆఖరుకల్లా పూర్తి చేసే విధంగా వాలంటీర్లు కృషి చేయాలన్నారు. ఎవరైనా బేస్‌మెంట్ వేసి, ఆ తరువాత వదిలేసిన లబ్ధిదారులు ఉంటే వారిని వెంటనే నిర్మాణ పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని, ఒకవేళ కట్టుకోకపోతే వాటిని రద్దు చేసి కొత్త లబ్ధిదారునికి మంజూరు చేయాలని అధికారులను వారు సూచించారు. అలాగే లబ్ధిదారులకు సిమెంటు, ఇసుక, స్టీల్, మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రత్యేక చొరవ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మిగాయత్రి, మండల స్పెషల్ ఆఫీసర్ రవీంద్రనాథ్‌రెడ్డి, ఎంపీడీవో మల్లికార్జునరెడ్డి, ఈవో రవిశంకర్‌రెడ్డి, ఏపీఎం బాలస్వామి, ఏపీవో చంద్రశేఖర్, ఎంపీటీసీలు కటిక చంద్రశేఖర్, మణిగోపాల్‌రెడ్డి, వార్డు సభ్యులు ముత్యాల ఆంజనేయులు, బికారి, వెంకటేష్, బండల షకూర్, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు అండగా జగన్ ప్రభుత్వం

**కడప కార్పొరేషన్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:**



కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో అండగా ఉంటుందని వైఎస్ఆర్‌టీయూసీ కడప నగర అధ్యక్షుడు ఏ1 అంబులెన్స్ నాగరాజు పేర్కొన్నారు. కార్మికులకు ఎన్నో ఉపయోగపడే కార్యక్రమాలు జగన్ సర్కార్ చేపడుతున్నదని కొనియాడారు. గురువారం కడపలో విలేకరులతో నాగరాజు మాట్లాడుతూ కార్మికుల దినోత్సవం మే 1వ తేదీన వైకాపా మండల కార్యాలయంలో జరిగే క్యాక్రమాలకు తరలి రావాలని కార్మికులకు పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో రాష్ట్ర కార్మికులకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపడుతుందన్నారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

## కేసీ కెనాల్ ధ్వంసం చేసిన నిందితులపై కేసు నమోదు

**ప్రొద్దుటూరు క్రైం, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:**

పాత కేసీ కెనాల్ క్వార్టర్స్‌ను ధ్వంసం చేసిన ఘటనలో నిందితులపై ప్రొద్దుటూరు రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు. బంగ్లా గైబుసాబ్ లస్కర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఖాజా, ప్రశాంత్‌లపై కేసు నమోదు చేయడం జరిగింది. పోలీసుల వివరాల మేరకు మండల, మైదుకూరు రోడ్డులో ఉన్న కేసీ కెనాల్ క్వార్టర్స్ పాతపడినందున అందులో ఎవరూ నివాసం లేరు. ఫిర్యాదుదారు కేసీ కెనాల్ క్వార్టర్స్‌ను ఎవరో పగలగొడుతున్నారని సమాచారం వచ్చినందున అక్కడికి వెళ్లి చూడగా ఏపీ09 డీఏ 2101 నెబరు గల జేసీడీ డ్రైవరు కేసీ కెనాల్ క్వార్టర్స్ పగలగొట్టినట్లు బంగ్లా బైబుసాబ్ లస్కర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్పీ తెలిపారు.

## ప్రభుత్వ ప్రతిష్ట పెంచేలా ప్రజల సమస్యలను నాణ్యవంతంగా పరిష్కరించాలి

**-స్పందన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్లకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దిశా నిర్దేశం**

**-జగనన్నకు చెబుదాం... కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి : జిల్లా కలెక్టర్ గిరీష పి.ఎస్.**

**రాయచోటి, ఏప్రిల్ 28, ప్రభాతవార్త :**

ప్రభుత్వ ప్రతిష్ట పెంచేలా ప్రజల సమస్యలను నాణ్యవంతంగా పరిష్కరించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జిల్లా కలెక్టర్లు, ఎస్పిలను ఆదేశించారు. శుక్రవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మే నెల 9న లో భాగంగా స్పందన అర్జీలు, నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు, జగనన్న భూ హక్కు- భూ రక్ష పథకం, నాడు - నేడు కార్యక్రమంలో భాగంగా చేపట్టిన పాఠశాలల అభివృద్ధి, జగనన్న విద్యాకానుక, సచివాలయ సేవలు తదితర అంశాల్లో సాధించిన ప్రగతి, ఇంకనూ తీసుకోవాల్సిన చర్యలు తదితరాలపై అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పిలతో రాష్ట్ర ముఖ్యమంత్రి సమీక్షించారు. ఈ కార్యక్రమానికి రాయచోటి కలెక్టరేట్లోని వీసీ హాలు నుండి జిల్లా కలెక్టర్ గిరీష పి.ఎస్, జిల్లా ఎస్పీ గంగాధర రావు, డిఆర్వో సత్యనారాయణలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ అధికారుల పనితీరు బాగుంటేనే పరిపాలన కూడా సంతృప్త స్థాయిలో సాగుతుందన్నారు. ఇందులో భాగంగా మే నెల 9న "జగనన్నకు చెబుదాం" కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతగా ప్రారంభిస్తోందన్నారు. అలాగే జూన్ నెల 12న పాటశాలలు తెరిచే లోగా జగనన్న విద్యా కిట్లను పాటశాలలకు చేర్చి విద్యార్థులకు పారదర్శకంగా పంపిణీ చేయాలనీ చెప్పారు. అలాగే రాష్ట్రంలో గంజాయి నిర్మూలనకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, యూనివర్సిటీలు, కళాశాలల్లో గంజాయి వల్ల కలిగే అనర్ధాలను విద్యార్థులకు అవగాహన కలిగేలా కార్యక్రమాలు, ప్రచారం నిర్వహించాలని ఎస్పిలను ఆదేశించారు. నాణ్యమైన సేవలను అందించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయా అంశాలలో అమలు చేయాల్సిన చర్యలపై రాష్ట్ర ముఖ్యమంత్రి కలెక్టర్లు, ఎస్పిలకు దిశా నిర్దేశం చేశారు. ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ ముగిసిన అనంతరం.. విసి హాలులో హాజరయిన జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ గిరీష పి.ఎస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకాల లక్ష్యాల సాధనకు అధికారులు నిబద్దతతో ణాళికాబద్ధంగా పనిచేయాలన్నారు. మే నెల 9న రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యతగా ప్రారంభించనున్న "జగనన్నకు చెబుదాం" కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రివర్యుల స్వీయ పరిశీలన పర్యవేక్షణలో ముఖ్యమంత్రి కార్యాలయ స్థాయి నుండి నేరుగా సచివాలయాల పరిధిలో పర్యవేక్షణ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నడిచేందుకు ప్రత్యేకంగా నియమించిన సీనియర్ లెవెల్ ఐఏఎస్ అధికారులు నెలకు రెండు పర్యాయాలు జిల్లాల్లో పర్యటించి ఈ కార్యక్రమం అమలు తీరును పరిశీలిస్తారన్నారు. ఈ వినూత్న ప్రాజెక్టు విధానం ద్వారా నాణ్యమైన, సంతృప్తికరమైన, పారదర్శకమైన.. పరిష్కారం అందుతుందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా 1902 కాల్స్ స్వీకరణ, ఐవిఆర్ఎస్ ఎస్.ఎం.ఎస్. సందేశం, ఫీడ్ బ్యాక్, అప్ డేట్ సమాచారం ఎప్పటికప్పుడు హెల్ప్ డెస్క్, కంట్రోల్ రూమ్ నుండి అందుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నవరత్నాలు పేదలందరికీ ఇళ్ల పథకంలో భాగంగా జిల్లాలో ఇంటి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో 19,152 గృహాలు పూర్తి కావడం జరిగిందని, జగనన్న లెఔట్ కాలనీలలో తుది దశలో ఉన్న ఇళ్ళను వెంటనే పూర్తి చేయాలనీ గృహనిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు. జూన్ నెల 12న పాటశాలలు తెరిచే లోగా జిల్లాకు వచ్చిన జగనన్న విద్యా కిట్లను ఎటువంటి లోటుపాట్లు లేకుండా పక్కాగా పంపిణీ చేయాలన్నారు. మే ఒకటవ తేది లోగా పాటశాలలకు నైట్ వాచ్మెన్ నియామకాల ప్రక్రియ పూర్తి చేయాల విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.


